JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి | శనివారం 16-08-2025
Medchal - Malkajgiri | Saturday 16-08-2025

jayabherinews

సంపుటి : 02 | సంచిక : 83 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 83 | Pages : 8 | ₹: 5





# గోల్కొండ కోట పై మువ్వన్నెల జెండా

2 లో

తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసింది, కుల గణన సైతం చేసి దేశానికి దిక్సూచిగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు, యువత, చేతి వృత్తులు, అన్ని వర్గాలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత అందిస్తుందన్నారు. తెలంగాణలో గోల్కొండ కోటలో రాష్ట్ర ప్రభుత్వం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తోంది. కోట ప్రధాన ద్వారం వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి గోల్కొండ కోటలోని రాణీమహల్ వద్ద ఉన్న వేదికలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకను వీక్షించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు.

- ప్రజాస్వామ్య పునరుద్ధరణ నుంచి సమగ్ర అభివృద్ధి వరకు

జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 15 :

ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. 'అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, తొలి ప్రధాని నెహ్రూ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణను ప్రపంచంలో అగ్రభాగాన నిలిపేందుకు కృషిచేస్తున్నాం. ఆనాడు దేశం ఎంతో సంక్షోభంలో ఉంది. 79 ఏళ్ల కఠోర శ్రమతో, గొప్ప నాయకుల త్యాగాలతో దేశం ఈ స్థాయికి చేరుకుంది. దాంతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవనుంది. వారి స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం పాలన చేస్తుంది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన పునుద్ధరించాం. ప్రజలు, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాం. కులగణనతో వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల డిమాండ్ ను నెరవేర్చాం. ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీ పడుతూ ప్రజలకు సంక్షేమం అందిస్తూ ముందుకు సాగుతున్నాం. సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని ఎంచుకున్నాం. గాంధీజీ సారథ్యంలో సాగిన స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసా మార్గం ప్రపంచానికి కొత్త ఆయుధంగా మారింది. నెహ్రూ నాయకత్వంలో దేశ అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానత, అస్పృశ్యతలపై పోరాటానికి నాంది పలికాం. ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆగస్టు 14 అర్ధరాత్రి తొలి ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం కోట్లాది భారతీయులను ఏకం చేసింది. దేశంలో గత పదేళ్ల పాలనను చూస్తే ఇప్పుడు మరోసారి నెహ్రూ పాలనను స్మరించుకోవాలి. దేశంలోని కర్షకుడు, కార్మికుడు అన్ని వర్గాల వారికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం రావాలి. అసమానతలు రూపుమాపాలి.

# రూ.లక్ష కోట్లతో కొత్త పథకం

2 లో

- సామాన్యులకు డబుల్ దీపావళి.. మోదీ ఇండిపెండెన్స్ డే గిఫ్ట్

జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 15 :

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు. దీపావళి సందర్భంగా దేశానికి బిగ్ గిఫ్ట్ అందిస్తామని ప్రకటించారు ప్రధాని మోదీ. ఈ దీపావళికి మీకు డబుల్ దీపావళి అవుతుందని, దేశ ప్రజలకు పెద్ద బహుమతి లభించనుందని చెప్పారు. భారత్ ఈ రోజు తన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటోంది. ఎర్రకోటపై వరుసగా 12వ సారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం థీమ్ "నయా భారత్"గా జరుపుకుంటున్నాం. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణల కోసం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ప్రధాని మోదీ తెలిపారు. GST రేట్లను సమీక్షించాల్సిన సమయం ఆసన్నమైందని మోదీ అన్నారు.



# అమల్లోకి వచ్చిన ఫ్రీ బస్

జయభేరి, విజయవాడ, ఆగస్టు 15:

ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు పండగ రోజు రానే వచ్చింది. నేటి సాయంత్రం నుంచి మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమల్లోకి వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పథకం అమలులోకి రానుంది. మహిళలతో కలిసి కొద్ది దూరం ప్రయాణం చేశారు. వారికి అందించే పథకాలు గురించి ఆరా తీస్తారు. ఉచిత పథకం కేవలం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ బస్సులకు మాత్రమే పరిమితం చేశారు. మిగతా బస్సుల్లో ప్రయాణం చేస్తే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

...మిగతాది 2 లో

# కేసీఆరే బెటర్

## మూడ్ ఆఫ్ ది సర్వే

జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 15 :

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటింది. సీఎంగా రేవంత్‌రెడ్డి పాలన తొలి ఏడాది వరకు బాగానే సాగినట్లు అనిపించింది. కానీ, ఇప్పుడు పెద్దగా పనులేమీ చేసినట్లు కనిపించడం లేదు. పథకాలు ముందుకు సాగడం లేదు. హామీలు అమలు కావడం లేదు. ఈ భావన ప్రజల్లో కనిపిస్తోంది. ఈ తరుణంలో మూడ్ ఆఫ్ది పీపుల్స్ అండ్ పబ్లిక్ సంస్థ నిర్వహించిన తాజా సర్వేలో సంచలన నిజాలు వెల్లడయ్యాయి. ఈ సర్వేలో ఏ సీఎం పాలన బాగుందని అడిగిన ప్రశ్నకు మెజారిటీ ప్రజలు కేసీఆర్‌కే ఓటు వేశారు. సర్వేలో ప్రజలు కేసీఆర్ పాలనకు 55.68% మద్దతు ఇవ్వగా, రేవంత్ రెడ్డికి 28.40% మాత్రమే మద్దతు లభించింది.కేసీఆర్ నాయకత్వంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పాలన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి రాష్ట్ర అభివృద్ధికి గణనీయమైన కృషి చేసిందని చాలా మంది భావిస్తున్నారు. అందుకే సర్వేలో 55.68% మంది కేసీఆర్‌కు మద్దతు ఇచ్చారని తెలుస్తోంది.



కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఈ భావోద్వేగ కారణం ఇప్పటికీ ప్రజల మనసుల్లో బలంగా నాటుకుంది.

...మిగతాది 2 లో

# నిన్న ఎమ్మార్వో.. ఇవాళ ఎస్ ఐ

- నీ అందం మత్తెక్కిస్తోంది...
- న్యూడ్ కాల్ మాట్లాడు
- బరి తెగిస్తున్న అధికారం

జయభేరి, అనంతపురం, ఆగస్టు 15 :

"నీ అందం నన్ను కవ్విస్తోంది. నీ వయసు నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏం చేస్తే నువ్వు నా సొంత మవ్వుతావు.. రోజు నీతో వీడియో కాల్ మాట్లాడుతున్న కదా.. నువ్వు కూడా నాతో నగ్నంగా మాట్లాడొచ్చు కదా.. నేను చూస్తుండగా నువ్వు బట్టలు విప్పేయచ్చు కదా.. ప్లీజ్ నన్ను సుఖపెట" ఇదీ ఓ కేసు నిమిత్తం పోలీస్ స్టేషన్ కు వచ్చిన మహిళతో ఓ ఎస్సై మాట్లాడిన మాటలు.అతడి పేరు రాజశేఖర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లా ముదిగిబ్బ మండలంలోని పట్నం పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేస్తున్నారు.

...మిగతాది 2 లో



సృష్టి ఫర్టిలిటీ హాస్పిటల్ ఉదంతంతో నగరంలో నకిలి ఫర్టిలిటీ సెంటర్లపై పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో సరోగసి, ఐవీఎఫ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న తల్లీకొడుకును అదుపులోకి తీసుకున్నారు.

# మేడ్చల్ లో అక్రమ సరోగసి

జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 15:

అక్రమ సరోగసీ & ఎగ్ ట్రేడింగ్ సెంటర్ ముఠాగుట్టు రట్టు చేశారు మేడ్చల్ SOT, పేట్ బషీరాబాద్ పోలీసులు. పిల్లలు లేని జంటల ఆవేదనను డబ్బు కోసం వాడుకున్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ జిల్లా పేట్ బషీరాబాద్‌లోని మేడ్చల్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ప్రధాన నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి @ లక్ష్మి, గతంలోనే ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఆమె

...మిగతాది 2 లో

# మర్వాడీ గో బ్యాక్..

## హిందూ సమాజాన్ని చీల్చే మహా కుట్ర

- కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేస్తున్న డ్రామాలివి
- పాతబస్తీని ఐఎస్ఐ అడ్డాగా మార్చిన రోహింగ్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు?
- మీరు మర్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే... రోహింగ్యాలు గో బ్యాక్ ఆందోళనలు చేస్తాం...
- మేం ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ గెలిచేదా?
- ఇండీ కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా?
- రాహుల్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది
- కేంద్ర మంత్రి బండి సంజయ్

జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 15 :

హైదరాబాద్ యూసుఫ్ గూడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితో కలిసి తిరంగా ర్యాలీని ప్రారంభించిన బండి సంజయ్ మర్వాడీ గో బ్యాక్ పేరుతో కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల నాయకులు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

...మిగతాది 2 లో

# శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్

- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసల వర్షం



జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 15 :

శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆషామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు.2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్,

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రూ.లక్ష కోట్లతో కొత్త పథకం

మేము కొత్త తరం GST సంస్కరణను తీసుకురాబోతున్నాం. సామాన్యులకు పన్నులు మరింత తగ్గుతాయి. GST రేట్లు భారీగా తగ్గించాలని భావిస్తున్నాం, తద్వారా ప్రజలకు మరింత ఊరట కలగనుంది. గత 8 ఏళ్లుగా జీఎస్టీలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాం, తరువాత తరానికి మరిన్ని మార్పులు అందించబోతున్నాం. దేశ వ్యాప్తంగా ట్యాక్స్ భారాన్ని తగ్గిస్తామని ప్రధాని మోదీ శుభవార్త చెప్పారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని బలోపేతం చేయడానికి, అవసరమైతే ఇతరులను బలవంతం చేయడానికి ఉపయోగిస్తామని ప్రధాని అన్నారు. ట్రోల్, డీజిల్ వంటి చమురు ఉత్పత్తులను లక్షల కోట్లు పెట్టి కొనాల్సి వస్తోందని మోదీ అన్నారు. ఇంధనం విషయంలోనూ ఆత్మనిర్భర్ సాధించాల్సిన అవసరం ఉందన్నారు. అది సాధ్యమైతే ఆ డబ్బు దేశాభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చన్నారు. బడ్జెట్‌లో అత్యధికంగా పెట్రోల్, డీజిల్ దిగుమతులకే ఖర్చు చేయాల్సి వస్తోందని చెప్పారు. ఆ ధనాన్ని చమురు దిగుమతుల కోసం విదేశాలకు చెల్లించాల్సి వస్తోందని.. సముద్ర మంథన్ ద్వారా సముద్రంలో చమురు నిక్షేపాలు వెలికితీస్తున్నట్లు చెప్పారు. ఫర్టిలైజర్ల విషయంలో విదేశాలపై ఆధారపడాల్సి వస్తోందని మోదీ అన్నారు. ''ఫర్టిలైజర్ల వినియోగంతో భారత భూమాతను కూడా ఇబ్బంది పెడుతున్నాం. దేశంలో యువత, పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలుకుతున్నా. భూమికి నష్టం కలిగించకుండా ఫర్టిలైజర్లు తయారుచేద్దాం రండి'' అని మోదీ పిలుపునిచ్చారు.మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నారని మోదీ అన్నారు. ఇన్నోవేటివ్ ఐడియాలతో వస్తే అండగా ఉంటానని అన్నారు. నిబంధనల వల్ల దేశాభివృద్ధి ఆగిపోకూడదని.. అవసరమైతే ప్రభుత్వ నిబంధనల్లో మార్పులు తీసుకొస్తామన్నారు. ప్రపంచ మార్కెట్‌కు నాణ్యమైన ఉత్పత్తులను అందించాలన్నారు. ధర తక్కువ.. నాణ్యత ఎక్కువ ఉండాలని సూచించారు. ఈ నినాదంతో ముందుకెళ్తే.. మనదే విజయమని స్పష్టం చేశారు.

**10 ట్రిలియన్ భారత్ కోసం..**

2047 నాటికి దేశాన్ని 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి, పాలనను ఆధునీకరించడానికి ఒక ప్రత్యేక సంస్కరణ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మోదీ ప్రకటించారు. సరిహద్దు ప్రాంతాల్లో జనాభా అసమతుల్యత దేశ భద్రతకు సవాలుగా మారుతోందని పేర్కొంటూ.. దీనిని పరిష్కరించడానికి ఒక 'హైపవర్డ్ డెమోగ్రఫీ మిషన్'ను ప్రారంభించనున్నట్లు మోదీ ప్రకటించారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌లను, డిజిటల్ చెల్లింపుల కోసం యూపీఐను ఎలా అభివృద్ధి చేసుకున్నామో.. అలాగే జెట్ ఇంజిన్ల విషయంలోనూ స్వయం సమృద్ధి సాధించాలని, శాస్త్రవేత్తలు, యువత ఈ సవాల్‌ను స్వీకరించాలని మోదీ పిలుపునిచ్చారు.

**గత దశాబ్దం సంస్కరణ, పనితీరుపై సమీక్ష**

భారత్ ఏ దేశానికి తీసిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. ఎవరినీ తక్కువ చేయడానికి మన శక్తిని వృథా చేయకూడదు. మనం మన మార్గాన్ని మరింత విస్తృతం చేసుకోవాలని దేశ ప్రజలకు సూచించారు. మనం మన మార్గాలను పెంచుకుంటే, ప్రపంచం కూడా మనల్ని గౌరవిస్తుంది. ప్రపంచంతో పోటీ పెరుగుతున్నప్పుడు, ఆర్థిక స్వార్థం పెరుగుతుందన్నారు. మనం సంక్షోభాల సమయంలో కుంగిపోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని మోదీ పిలుపునిచ్చారు. మనం ఓ మార్గాన్ని ఎంచుకుంటే, ఏ స్వార్థం మనల్ని వెనక్కి లాగలేదన్నారు. గత దశాబ్దంలో సంస్కరణ, పనితీరు బాగా రూపాంతరం చెందింది, కానీ ఇప్పుడు మరింత ఎదగాలంటే, అభివృద్ధి చెందాలంటే మనం మరింత కొత్త శక్తితో ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు.

## గోల్కొండ కోట పై మువ్వన్నెల జెండా

మనది ధనిక, ఆర్థికపరమైన దేశంగా మారాలని ప్రజలకు ఫలప్రద పాలన సాగాలని నెహ్రూ దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేశారు. ఆ దిశగా చర్యలు తీసుకుని పాలన చేశారు. లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా నిలబెట్టడంలో విజయం సాధించారు. పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని పలు రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ నుంచి సమగ్ర అభివృద్ధి వరకు 2023 డిసెంబర్ 7న మేము అధికార బాధ్యతలు చేపట్టిన వెంటనే రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించాం. ప్రజల ఆశయాలు, ఉద్యమకారుల త్యాగాలు, అమరవీరుల కలలను గౌరవిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మా పాలనను దిశానిర్దేశం చేశామన్నారు. 9వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని చారిత్రాత్మక గోల్కొండ కోటలో ఘనంగా వేడుకలు జరిగాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు.. తెలంగాణ పోలీసు బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పరేడ్‌లో పలు పోలీసు బెటాలియన్లు ఆకట్టుకునే కవాతు ప్రదర్శించాయి. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గోల్కొండ కోట పరిసరాలు జాతీయ పతాకాల రెపరెపలతో, దేశభక్తి నినాదాలతో ఉద్విగ్నంగా మారాయి.

రాష్ట్ర సాధన కోసం పోరాడిన యోధులకు నివాళులర్పించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు, కొత్త ప్రాజెక్టులు, రాష్ట్ర ఆర్థిక స్థితి మెరుగుదలపై దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఒక్కటే ఉందని.. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.తెలంగాణను కేవలం 20 నెలల కాలంలోనే పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రతో దేశానికి రోల్ మోడల్‌గా నిలిపినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన నిత్యావసరాలు అందుబాటు ధరల్లో అందించే లక్ష్యంతో రేషన్ షాపుల ద్వారా 'సన్న బియ్యం' పంపిణీని ప్రారంభించామన్నారు. రూ.13 వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచేలా జూలై 14 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించినట్లు వెల్లడించారు.25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణాలను మాఫీ చేసి, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్రను సృష్టించామని సీఎం చెప్పారు. అన్నం పెట్టే రైతు అప్పుల కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో 'ఇందిరమ్మ రైతు భరోసా' కింద ఎకరానికి రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించామన్నారు. కేవలం 9 రోజుల్లో 70 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు జమ చేశామని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మందికి కూడా ఈ సాయం అందించినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని ప్రకటించారు. పదేళ్ల తర్వాత పేదల సొంతింటి కలలను సాకారం చేసేందుకు 'ఇందిరమ్మ ఇళ్ల' నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లను మంజూరు చేశామని, వీటి కోసం రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నట్లు సీఎం తెలిపారు.

## నిన్న ఎమ్మార్వో.. ఇవాళ ఎస్ ఐ

ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ తన భర్త నుంచి విడాకులు తీసుకుంది. ఈ కేసులో భరణం ఇప్పించాలని ఆమె తరపున గిరిజన మహిళ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళింది. ఆ గిరిజన మహిళ చూసేందుకు అందంగా ఉండడంతో.. దీనిని అదునుగా తీసుకున్న రాజశేఖర్ ఆమెను ఇబ్బంది పెట్టడం మొదలుపెట్టాడు. తన కోరిక తీర్చాలని.. అప్పుడే న్యాయం చేస్తానని .. ఆలా చేయకపోతే తన నుంచి ఇబ్బందులు తప్పవని ఆమెను వేధింపులకు గురిచేసాడు. ఆమె నంబరు తీసుకుని రాత్రిపూట పదేపదే కాల్స్ చేసి ఇబ్బంది పెట్టేవాడు. అతడు నగ్నంగా మారి.. ఆమెను కూడా అలానే మారిపోవాలని ఒత్తిడికి గురి చేసేవాడు. తన భార్యను వదిలిపెట్టాలని ఆ గిరిజన మహిళ భర్త వేడుకున్నప్పటికీ ఎస్సై వినిపించుకునేవాడు కాదు. ఓసారి ఆమె అనంతపురం వెళ్ళింది. ఆమెను ఎస్ఐ వెంబడించాడు. తన వాహనంలో ఎక్కాలని ఒత్తిడికి గురిచేసాడు.రాజశేఖర్ వేధింపులు అంతకంతకు పెరిగిపోవడంతో ఆ మహిళ తనకు వీడియో కాల్ చేసినప్పుడు.. దానిని రికార్డ్ చేసింది. ఆ వీడియోలో ఎస్ఐ రాజశేఖర్ టవల్ తో ఉన్నాడు. ఆ మహిళతో అత్యంత అసభ్యకరంగా మాట్లాడాడు. అంతేకాదు తన ప్రైవేట్ పార్ట్స్ బయటికి తీసి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ వీడియో బయటికి రావడంతో ఎస్ఐ బాగోతం బయటకు వచ్చింది. ఈ విషయం ఉన్నతాధికారులు దృష్టికి వచ్చింది. దీంతో అతని వేకెన్సీ రిజర్వ్ కు బదిలీ చేస్తూ ఎస్పీ నిర్ణయం తీసుకున్నారు. అతని వ్యవహారంపై విచారణ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

# కొత్త భారత్ ను ఆవిష్కరిద్దాం...



దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఢిల్లీలోని ఎర్రకోటలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ జెండా ఎగరవేశారు. ప్రధానమంత్రి హోదాలో జాతీయ జెండాను ఎగరవేయడం ఇది 12వసారి. గతంలో ఏ ప్రధానమంత్రి సాధించని ఘనతను నరేంద్ర మోడీ తన పేరు మీద లిఖించుకున్నారు.. దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు మోదీ స్పష్టం చేశారు. మేడిన్ ఇండియా దేశ శక్తిని ప్రపంచానికి చాటుతుందన్నారు. సెమీకండక్టర్ల రంగంలో భారత్ పురోగతి సాధించిందన్నారు. ఇప్పటికే నాలుగు సెమీకండక్టర్ యూనిట్లు ప్రారంభించినట్లు గుర్తు చేసిన మోదీ.. మరో ఆరు సెమీకండక్టర్ యూనిట్లు రెడీ అవుతున్నట్లు తెలిపారు. . మేడిన్ ఇండియా సాయంతోనే ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయ్యిందన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయానికి అతిపెద్ద కారణం మన సాంకేతికత, రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా శక్తి అని అన్నారు. ఉగ్రవాదులను రక్షించడానికి వచ్చిన పాకిస్తాన్‌ను కొన్ని గంటల్లోనే మోకరిల్లేలా చేశామన్నారు.గత స్వాతంత్ర వేడుకల్లో తమ ప్రభుత్వం ఏం చేసిందో.. ఏం చేయబోతుందో నరేంద్ర మోడీ చెప్పేవారు. కానీ ఈసారి స్వాతంత్ర వేడుకల్లో పాకిస్తాన్ ను ఉతికి ఆరేశారు. అమెరికాకు పరోక్ష హెచ్చరికలు పంపించారు. కొద్దిరోజులుగా దేశంలో ఓటు చోరీ అంటూ హడావిడి చేస్తున్న రాహుల్ కు చురకలు అంటించారు.ఉగ్రవాదానికి సహకరించే వారికి గట్టి సమాధానం చెబుతాం. మన సైన్యానికి పూర్తిస్థాయిలో స్వేచ్ఛనిచ్చాం. న్యూక్లియర్ బెదిరింపులకు భయపడేది లేదు. ఎవరో హెచ్చరిస్తే వణికిపోయేది లేదు. దేశ సౌభాగ్యం కోసం ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేసేది లేదు.. మన దేశం జోలికి వస్తే ఎవరినైనా వదిలిపెట్టేది లేదు. దాయాది దేశం మనల్ని కవ్విస్తే.. వారి దేశంలోకి వెళ్లి.. ఉగ్రవాదులను మట్టుపెట్టాం. రక్తం, నీళ్లు ఎప్పుడూ కలిసి ప్రవహించవు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశ రాజ్యాంగం అమలు కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారు. సింధు నది మీద భారతదేశానికి పూర్తిస్థాయిలో హక్కులు ఉన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతు ఇచ్చే వారిని వేరువేరుగా చూడము.. డాలర్ల మీద, పౌండ్ల మీద భారతదేశం ఆధారపడదు. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా స్వీయ సమృద్ధి సాధించామని'' నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ''కొంతమంది వ్యక్తులు మన దేశ రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారు. మన దేశ వ్యవస్థలను ప్రపంచ వేదికల మీద విమర్శిస్తున్నారు. ఇటువంటి విధానాలను భారత్ చూస్తూ ఊరుకోదు. దేశ ఔన్నత్యాన్ని.. దేశ సౌభాగ్యాన్ని కాపాడే బాధ్యతను మేం తీసుకున్నాం. ఆదే దిశగా అడుగులు వేస్తాం. అంతేతప్ప అడ్డగోలుగా ప్రవర్తిస్తే దానికి తగ్గట్టుగానే ఈ దేశ ప్రజలు సమాధానం చెబుతారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడే రోజుల పోయాయి. భారత్ హితం కోసం ఎటువంటి నిర్ణయాలైనా తీసుకుంటాం. ఒక పట్లగా వెనుకంజ వేసే రోజులు కావు ఇవి. ఈ దేశం కోసం ఏం చేయాలో మాకు తెలుసు. ఈ దేశం కోసం ఎలాంటి అడుగులు వేయాలో కూడా మాకు తెలుసు అని'' నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు..అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదని మోదీ అన్నారు. అది గతంలో నడించిందని.. ఇప్పుడు అటువంటి బ్లాక్‌మెయిల్స్‌కు భారత్ భయపడే ప్రసక్తే లేదని పరోక్షంగా పాక్ ఆర్మీ చీఫ్‌కు మోదీ కౌంటర్ ఇచ్చారు. ఉగ్రవాదం మానవాళి మనుగడే ముప్పు అని వ్యాఖ్యానించారు. సింధూ నీళ్లు కేవలం మన దేశ రైతులకు మాత్రమేనని తేల్చి చెప్పారు. ఎప్పటికీ నీరు, రక్తం కలిసి ప్రవహించవని అన్నారు. ''సింధూ నది విషయంలో మరో మాట లేదు. వాటిని పాక్ కు ఇచ్చే ప్రసక్తే లేదు. దేశంలో నీటి కొరత ఉన్న ప్రాంతాలకు ఆ నీటిని తరలిస్తాం. సింధూ నదిపై సంపూర్ణ అధికారం భారత్‌దే. దీనిపై ఎప్పటికీ చర్చలు జరిపేది లేదు'' అని మోదీ స్పష్టం చేశారు.భారత్ ఏ దేశానికి తీసిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. ఎవరినీ తక్కువ చేయడానికి మన శక్తిని వృథా చేయకూడదు. మనం మన మార్గాన్ని మరింత విస్తృతం చేసుకోవాలని దేశ ప్రజలకు సూచించారు. మనం మన మార్గాలను పెంచుకుంటే, ప్రపంచం కూడా మనల్ని గౌరవిస్తుంది. ప్రపంచంతో పోటీ పెరుగుతున్నప్పుడు, ఆర్థిక స్వార్థం పెరుగుతుందన్నారు. మనం సంక్షోభాల సమయంలో కుంగిపోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని మోదీ పిలుపునిచ్చారు. మనం ఓ మార్గాన్ని ఎంచుకుంటే, ఏ స్వార్థం మనల్ని వెనక్కి లాగలేదన్నారు. గత దశాబ్దంలో సంస్కరణ, పనితీరు బాగా రూపాంతరం చెందింది, కానీ ఇప్పుడు మరింత ఎదగాలంటే, అభివృద్ధి చెందాలంటే మనం మరింత కొత్త శక్తితో ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 'నయా భారత్' అనే థీమ్‌తో జరుగుతున్నాయి. ఇది 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆపరేషన్ సిందూర్ విజయాన్ని హైలైట్ చేస్తున్నాయి. జ్ఞానపథ్‌లో, వ్యూ కట్టర్‌లో ఆపరేషన్ చిహ్నం ఉంది. దాని థీమ్‌తో ప్రేరణ పొందిన ఫ్లవర్ ప్రజెంటేషన్ ప్రదర్శనలతో ఇది పూర్తి చేస్తారు.ఎర్రకోటలో ప్రసంగించే ముందు, ప్రధాని మోదీ కూడా Xలో పోస్ట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'వికసిత్ భారత్' కోసం ఒక విజన్‌ను షేర్ చేసుకుంటూ ప్రధాని మోదీ ఇలా రాసుకొచ్చారు. "అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ రోజు మనం స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేయడానికి, 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించడానికి మరింత కష్టపడి పనిచేయాలి. అమరవీరుల త్యాగాలు మనల్ని ప్రేరేపించాలని కోరుకుంటున్నాను. జై హింద్!" అని మోదీ పోస్ట్ చేశారు.

## మర్వాడీ గో బ్యాక్..

కుమార్ మండిపడ్డారు. మర్వాడీలు వ్యాపారం చేసుకుంటే తప్పేముందని ప్రశ్నించారు. ''మర్వాడీలు ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు.తెలంగాణను దోచుకోలేదు. వ్యాపారాలు చేసుకుంటూ సంపదను సృష్టించారు. జీడీపిని పెంపులో వారి పాత్ర చాలా ఉంది. హిందూ సనాతన ధర్మం కోసం పాటుపడుతున్నారు. అట్లాంటి మర్వాడీలు తెలంగాణ నుండి ఎందుకు వెళ్లిపోవాలి?''అని ప్రశ్నించారు. మర్వాడీ గో బ్యాక్ పేరుతో హిందూ సమాజాన్ని చీల్చే కుట్రలు మొదలయ్యాయని అన్నారు. హిందూ కుల వృత్తులను దెబ్బతీసేలా మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులను ఒక వర్గం వారే నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మర్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే... బీజేపీ పక్షాన ఒక వర్గం నిర్వహించే మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులకు వ్యతిరేకంగా హిందూ కుల వృత్తులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. దీంతోపాటు రోహింగ్యాల గో బ్యాక్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని చెప్పారు. హైదరాబాద్ లోని యూసుఫ్‌గూడలో బీజేపీ సెంట్రల్ జిల్లా శాఖ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ''హర్ ఘర్ తిరంగా ర్యాలీ'' కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వృత్తులను కాపాడాలని మేం ఉద్యమం చేస్తాం.79వ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' పేరుతో ర్యాలీలను ఘనంగా నిర్వహిస్తున్నాం.గతంలో కాంగ్రెస్ మూర్ఖత్వ పాలనలో జాతీయ జెండా పండుగను కూడా నిర్వహించుకోలేకపోయాం. జాతీయ జెండా పండుగను కొందరికే పరిమితం చేశారు. నరేంద్రమోదీ వచ్చాక ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగరేసేలా చర్యలు తీసుకున్నారు.వేలాది మంది బలిదానాలు, లక్షలాది మంది త్యాగాలు, కోట్లాది మంది పోరాటాలవల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.నరేంద్రమోదీ పాలనలో అనేక మార్పులు వచ్చాయి. ఇకపై చరిత్ర చెప్పుకోవాలంటే నరేంద్రమోదీకి ముందు, ఆ తరువాత పాలన అంటూ చెప్పుకునే పరిస్థితి వచ్చింది. 370 ఆర్టికల్ రద్దుతో శ్యామాప్రసాద్ కలలను సాకారం చేశారు. కాశ్మీర్ పై జాతీయ జెండాను ఎగరేయగలుగుతున్నామంటే కొంతమంది కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి ఆడుతున్న నాటకాలివి. మార్వాడీలు హిందూ సనాతన ధర్మాన్ని కొనసాగిస్తున్నారు. వాళ్లు ఏనాడూ తెలంగాణ సంపదను దోచుకోలేదు. కొంత మంది మాదిరిగా తెలంగాణను దోచుకోలేదు. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. వాళ్లు వ్యాపారాలు చేస్తూ తెలంగాణ జీడీపీని పెంపులో కీలక పాత్ర పోషించాలి. ఈ దేశంలో ఏ ప్రాంతంలోనైనా నివసించే హక్కుంది. తెలంగాణలో ఇతర రాష్ట్రాలవాళ్లు చాలా మంది ఉన్నారు. వాళ్లు ఉండకూడదని అంటున్నారా ?సిగ్గుండాలే. ఇతర దేశాల నుండి వచ్చిన రోహింగ్యాల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? హైదరాబాద్ లో ఎంతో మంది రోహింగ్యాలు పాత బస్తీని అడ్డాగా మార్చి ఐఎస్ఐ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. రోహింగ్యాలవల్ల ఎప్పటికైనా తెలంగాణకు ప్రమాదముందని నివేదికలు వస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు?మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వృత్తులను కాపాడాలని మేం ఉద్యమం చేస్తాం.11 ఏళ్లపాటు బీజేపీ అధికారంలో ఉంటే కాంగ్రెసోళ్లు ఓర్వలేకపోతోంది. ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తోంది. రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ బతుకు కుక్కలు చింపిన విస్తరిలా మారింది. ఇకనైనా తీరు మార్చుకోకపోతే ఆ పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరించారు.

## కేసీఆరే బెటర్

కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ వంటి పెద్ద ఎత్తున నీటిపారుదల తాగునీటి పథకాలు, 24 గంటల విద్యుత్ సరఫరా వంటివి ప్రజల్లో సానుకూల ఆలోచన కలిగించాయి. రైతు బంధు, దళిత బంధు, ఆసరా పెన్షన్లు వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించాయి. అవినీతి ఆరోపణలు, పరిపాలనలో కొన్ని వివాదాలు కూడా ఉన్నప్పటికీ, సర్వే ఫలితాలు కేసీఆర్‌కు ఇప్పటికీ బలమైన మద్దతు ఉందని సూచిస్తున్నాయి.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చింది. సర్వేలో 28.40% మద్దతు మాత్రమే రేవంత్ పాలనకు లభించింది. ప్రజల్లో ఒక విభాగం సానుకూల దృక్పథం ఉన్నప్పటికీ, ఇంకా చాలా మంది ఆయన పాలనను ఆమోదించలేదు. రేవంత్ రెడ్డి యువ నాయకుడిగా, డైనమిక్ నాయకత్వ శైలితో ప్రజలను ఆకర్షించారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు కొంత మద్దతు తెచ్చిపెట్టాయి. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, కుల గణన వంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా వెనుకబడిన వర్గాల మద్దతు పొందే ప్రయత్నం చేస్తోంది. అయితే కేసీఆర్‌తో పోలిస్తే, రేవంత్ రెడ్డి పాలన ఇంకా కొత్తగా ఉంది, కాబట్టి ప్రజలు దీర్ఘకాలిక ఫలితాలను అంచనా వేయడానికి సమయం కావాలి. ఆర్థిక సవాళ్లు, వాగ్దానాల అమలులో జాప్యం వంటివి రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణంగా భావిస్తున్నారు.సర్వేలో కేసీఆర్‌కు 55.68% మరియు రేవంత్‌కు 28.40% ఓట్లు రావడం వెనుక రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలు కీలక పాత్ర పోషించాయి. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా కేసీఆర్‌కు ఉన్న బలమైన గుర్తింపు ఇప్పటికీ ప్రజల మనసుల్లో ఉంది. రేవంత్ రెడ్డి ఈ స్థాయి భావోద్వేగ కనెక్షన్‌ను ఇంకా సృష్టించలేదు. కేసీఆర్ పాలన దీర్ఘకాలంగా (2014-2023) ఉండడం వల్ల, ఆయన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సుపరిచితం. రేవంత్ పాలన ఇంకా పూర్తిగా స్థిరపడలేదు, దీని వల్ల ప్రజలు ఆయన పట్ల ఇంకా సంశయంతో ఉన్నారు.

## అమల్లోకి వచ్చిన ఫ్రీ బస్

ఈ పథకం అమలు చేసేందుకు అన్ని డిపోల్లో ఏర్పాట్లు చేశారు. దీన్ని ఓ పండగలా సెలబ్రేట్ చేయాలని ప్రభుత్వం చెబుతోంది. అందుకు అనుగుణంగానే డిపోల్లో బస్‌లను సిద్ధం చేశారు. స్త్రీ శక్తి పేరుతో అమల్లోకి తీసుకొచ్చే ఉచిత బస్ ప్రయాణం పథకంలో భాగంగా మహిళలంతా ఎక్కడి నుంచి ఎక్కడికైనా రాష్ట్రంలో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రానికి చెందిన మహిళలు ప్రభుత్వం ప్రకటించిన బస్సుల్లో రాష్ట్రంలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ప్రయాణం చేసేటప్పుడు కచ్చితంగా కండక్టర్‌కి గుర్తింపు కార్డు చూపించాలి. ఫొటో గుర్తింపు కార్డు ఉంటే తప్ప ఉచిత ప్రయాణ టికెట్‌ను ఇవ్వబోరు. స్త్రీ శక్తిపేరుతో ఫ్రీ ఫెయిర్ పేరుతో టికెట్ ఇస్తారు. అది ఉచిత ప్రయాణానికి అవకాశం ఇస్తారు. ఆ టికెట్ తీసుకోకుండా ఉచితంగా ప్రయాణం చేయడానికి వీలు లేదు. అలా ప్రయాణం చేస్తే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. తూర్పుగోదావరి జిల్లాల్లో రెండు వందలకుపైగా సర్వీసల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. రాజమండ్రి, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు డిపోల నుంచి 73 రూట్లలో ఉచిత బస్‌లు తిప్పనున్నారు. చిత్తూరు జిల్లాల్లో పలమనేరు, పుంగనూరు, కుప్పం పరిధిలో నాలుగు వందలకుపైగా బస్‌లను ఉచిత పథకానికి కేటాయించారు.నెల్లూరు జిల్లాలో ఏడు డిపోల్లో ఉచిత బస్‌ల కోసం దాదాపు ఐదు వందల వాహనాలు కేటాయించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఏయే మార్గాల్లో ఎంత రద్దీ ఉంటుందో అందుకు తగ్గట్టుగానే బస్సులను కేటాయించారు. ఆ రూట్‌లలో ఎక్కువ బస్‌లు కేటాయించారు. ఘాట్‌మార్గాల్లో మాత్రం ఉచిత ప్రయాణంపై ఆంక్షలు విధించాలని అధికారులు భావిస్తున్నారు. జిల్లాలో 686 బస్సులుండగా 579, అనకాపల్లిలో 161 బస్సులను ఉచిత ప్రయాణానికి రెడీ చేశారు.బస్‌లను రెడీ చేయడమే కాకుండా సౌకర్యాలపై కూడా అధికారులు దృష్టి పెట్టారు. మరుగుదొడ్లు శుభ్రం చేశారు. ఫ్యాన్‌లు , కుర్చీలు అన్నింటినీ సరి చేశారు. బాలింతలుకూడా బస్‌లో ప్రయాణం చేసే అవకాశం ఉంటుందని గ్రహించి వారి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రయాణం చేసే మహిళలు ఇతర ప్రయాణికులు ఇబ్బంది పడకుండా పక్కగా ఏర్పాట్లు చేశారు. బస్‌ల కండిషన్ ఇప్పటికే చెక్ చేశారు. భద్రతాపరమైన చర్యలు తీసుకున్నారు. సిబ్బందిని అధిగమించేందుకు తాత్కాలికంగా సిబ్బందిని నియమించారు. వారికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చారు.

## మేడ్చల్ లో అక్రమ సరోగసి

కుమారుడు నరేందర్ రెడ్డి (JNTUలో కెమికల్ ఇంజనీరింగ్ చదివాడు). ఈ అక్రమ వ్యాపారంలో తల్లికి తోడుగా పనిచేస్తున్నాడని పోలీసులు గుర్తించారు.డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎగ్ డోనర్ లేదా సరోగేట్ మదర్‌గా చేయించి, లక్ష్మిరెడ్డి గ్యాంగ్ భారీ లాభాలు పొందింది. ఈ క్రమంలో, పోలీసులు నిందితుల వద్ద నుండి నగదు, ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, సిరంజీలు, గర్భధారణ మందులు, స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో లక్ష్మి నిందితురాలని పోలీసులు గుర్తించారు. సృష్టి ఫర్టిలిటీ హాస్పిటల్ ఉదంతంతో నగరంలో నకిలి ఫర్టిలిటీ సెంటర్లపై పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో సరోగసి, ఐవీఎఫ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న తల్లీకొడుకును అదుపులోకి తీసుకున్నారు. సరోగసీ రెగ్యులేషన్ యాక్ట్, అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ యాక్ట్, మరియు BNS యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని చిలకలూరిపేటకు చెందిన లక్ష్మి రెడ్డి, ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి సుచిత్ర, పద్మా నగర్ ప్రాంతాల్లో నివాసం ఉంటూ అక్రమంగా సరోగసీ & ఎగ్ ట్రేడింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాల నుండి పిల్లలు లేని మహిళలను తీసుకువచ్చి, తన ఇంట్లో ఉంచి, సరోగసీ IVF పద్ధతి ద్వారా గర్భం దాల్చేలా చేసి, చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. జేఎన్టీయూలో కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నరేందర్ రెడ్డి, తల్లికి తోడుగా ఈ అక్రమ క్లినిక్ నడపడంలో సహకరించాడు.లక్ష్మి రెడ్డికి గతంలోనే ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో, మాధాపూర్‌కు చెందిన హెగ్డే, లక్స్ ఆసుపత్రులతో సంబంధాలు పెంచుకుని ఈ రహస్య క్లినిక్‌ను నడిపినట్లు విచారణలో తేలింది. పోలీసులు నిందితులైన తల్లి కొడుకులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి ₹6.47 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. లెనోవో ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, సిరంజీలు, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజెక్షన్లు, హెగ్డే హాస్పిటల్ కేస్ షీట్లు, 5 స్మార్ట్ ఫోన్లు, 1 కీప్యాడ్ మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు సహకరించిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శూన్యం నుంచి సునామీ..

విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి.

# క్యాన్సర్ పై అవగాహన.. ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం

జయభేరి, ఉప్పల్




ఉప్పల్ లో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ వారు నిర్వహించిన క్యాన్సర్ పై అవగాహన, ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. నేను హెల్త్ మినిస్టర్ గా ఉన్నప్పుడు కరోనా టైమ్ కాబట్టి సంపూర్ణంగా పని చేసే అవకాశం లేకపోయింది. MNJ క్యాన్సర్ హాస్పిటల్లో, నిమ్స్ హాస్పిటల్స్ లో లేటెస్ట్ పరికరాలను తీసుకొచ్చి పెట్టాము. సీఎస్ఆర్ ఫండ్ కింద 40 కోట్లతో కొత్త హాస్పిటల్ కట్టించాము. అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్ల వస్తున్నాయి. మనం టెస్ట్ చేసుకుంటే తప్ప బయటపడే ప్రసక్తి లేదు కాబట్టి మనం తప్పకుండా ఈ క్యాన్సర్ స్క్రీన్ టెస్ట్ చేసుకోవాలని ఎడ్యుకేట్ చేస్తున్నం. నేను ఎంపీ అయిన తర్వాత సీఎస్ఆర్ ఫండ్ కింద కోటి రూపాయలు వస్తే వాటితో నాలుగు స్క్రీనింగ్ మిషన్లు తీసుకోవడం జరిగింది. అనేక రకాల శాస్త్ర విజ్ఞాన ఆవిష్కరణలు వచ్చాయి కాబట్టి చిన్న మిషన్ తో కూడా కాన్సర్ ను గుర్తించవచ్చు. ఈ మధ్య కాలంలో కిడ్నీ, లంగ్, మౌత్ క్యాన్సర్లు ఎక్కువయ్యాయి 30, 40 లక్షలు ఖర్చుపెట్టిన కూడా ప్రాణాలు పోతున్నాయి. కాన్సర్ కు చిన్న పెద్ద తేడా లేదు. ఉన్నోళ్లకు వచ్చిన గుడిశల్లో వారికీ వచ్చిన అదే ఖర్చు అవుతుంది కాబట్టి ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ చేసుకోండి. ఈ మధ్య కాలంలో మహిళలకు సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ కాన్సర్ ఇంకా రకరకాల క్యాన్సర్ ఎక్కువ మందిలో చూస్తున్నం. ఇవాళ కుటుంబాన్ని కంటికి రెప్పాల చూసుకునే వాళ్ళు మహిళలు మాత్రమే, ఆ మహిళలు కుటుంబంలో లేకపోతే అందకారంగా మారే ఆస్కారం ఉంది. బసవతారకం ఇన్స్టిట్యూట్ వాళ్ళు చేసేదే కాకా ప్రభుత్వాలు కూడా పట్టించుకోవాలని కోరుతున్నాను. ఈ స్క్రీనింగ్ మిషన్ల కోసం, ట్రీట్మెంట్ కోసం మా వంతు సహకారం అందిస్తామని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.



## 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

జయభేరి, మేడిపల్లి :

మేడిపల్లి పోలీస్ స్టేషన్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను మేడిపల్లి సిఐ ఆర్ గోవిందా రెడ్డి ఎగర వేయడమైనది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే మనం ఈరోజు జరుపుకుంటున్న జెండా పండుగకి కారణం, వాళ్ళ త్యాగాలు వృధా కానీఇవ్వకుండా దేశ సరిహద్దుల్లో సైనికులు అదేవిధంగా పోలీసులు వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వాతంత్ర ఫలాలను అందిస్తున్నారని తెలియజేసినాడు. అలాగే పోలీసులను ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరు తమ వృత్తిని నిబద్ధతతో సేవాగుణంతో చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియపరిచినాడు.



## పీర్జాదిగూడ 25వ డివిజన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- కాలనీలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



జయభేరి, మేడిపల్లి :

పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని శ్రీ సాయి ఎంక్లేవ్, విహారిక కాలనీ, సాయి హిల్స్, కార్ల్ అకాడమీ, ఇంద్రప్రస్థాన్, వెస్ట్ క్రాంతి కాలనీ శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్, కామన్, 25వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల సేవలను గుర్తుచేసుకుంటూ, మిఠాయిలు పంచడం జరిగింది. ఈ యొక్క జెండా వందన కార్యక్రమంలో 25వ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ నాయకులు, కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిధిగా పాల్గొని జాతీయ జండా ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్.



జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్లలోని ప్రభుత్వం జిల్లా పరిషత్ పాఠశాల, వివిధ ప్రైవేట్ స్కూల్స్, వివిధ కాలనీ అధ్యక్షులు ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ పాల్గొని జాతీయ జండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్బంగా కొత్త లక్ష్మి రవి గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం వల్ల మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం వదిలేసిన స్వాతంత్ర్య సమరయోదులను స్మరించుకుంటూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు,వివిధ స్కూల్స్ విద్యార్థులు, ఉపాధ్యాయు, వివిధ కాలనీల అధ్యక్షులు కమిటీల సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన కమిషనర్




జయభేరి, ఘట్కేసర్ :

ఘట్కేసర్ పురపాలక సంఘం ఆవరణలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ రాజేష్. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ ,మాజీ సర్పంచ్ మేడ బోయిన వెంకటేష్ ముదిరాజ్ , మాజీ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శోభా రెడ్డి,Dcc కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు వెంకటనారాయణ ముదిరాజ్, యూత్ ప్రెసిడెంట్ బొక్క సంజీవరెడ్డి ,sc cell బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్, మైనార్టీ సెల్ నాయకులు ఖయ్యూం భాయ్, సీనియర్ నాయకులు బొక్క సత్తిరెడ్డి, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

- మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్

జయభేరి, మూసాపేట్ :

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మూసాపేట్ డివిజన్ మోతీనగర్ చౌరస్తాలో, షైనింగ్ సీడ్స్ స్కూల్, మోతీనగర్ ఆంజనేయ స్వామి గుడి చౌరస్తాలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. షైనింగ్ సీడ్స్ చిల్డ్రన్ స్కూల్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం



జయభేరి, మూసాపేట్ :

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మూసాపేట్ డివిజన్ లోని మూసాపేట్ 'X' రోడ్ లో JAC ఆధ్వర్యంలో, భరత్ నగర్ EWS, శక్తి నగర్, బాబు జగ్జీవన్ రామ్ నగర్, వడ్డెర బస్తీ, జనతా నగర్, శ్రీరామ యూత్, మారుతి నగర్ లలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ గారు హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, పంచశీల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి లోపు ఫ్లైఓవర్ కింద ఉన్న రోడ్లను సిద్ధం

- ఉప్పల్ - ఘాట్కేసర్ రోడ్డును పరిశీలించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

జయభేరి, ఉప్పల్ :



ఉప్పల్ చౌరస్తా నుండి పీర్జాదిగూడ మీదుగా రింగ్ రోడ్డు వరకు ఈ రూట్లో ప్రజలు వెళ్లాలంటే నరకం చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో ఫ్లై ఓవర్ నిర్మాణానికి వందల కోట్లు మంజూరు చేస్తే కాంట్రాక్టర్ దివాలా తీసి సతాయిస్తున్నాడు. కొన్ని రోజులు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య వల్ల, బిటి రోడ్ ఫార్మేషన్ కాకపోవడం వల్ల, బిల్డింగులకు కంపెన్సేషన్ రాకపోవడం వల్ల ఇలా ఈ రోడ్డుకు ఉన్నంత గ్రహణం దేనికి లేదు. కొన్ని రోజులు కాంట్రాక్టర్, అధికారులు, కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళ్లి సతాయించారు... ఏది ఏమైనప్పటికీ ఇబ్బంది పడుతున్న మాత్రం ఈ ప్రాంత ప్రజలు. బైక్ పై వెళ్లే వారికి నడుములు పోతున్నాయి, గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుంది, వర్షం పడితే రోడ్లు చెరువు లాగా మారిపోతుంది.... రోడ్డు వేయకపోవడం వల్ల షాపుల్లో మట్టి పేరుకు పోతుందని నేను మంత్రి కలిసి నితిన్ ఘట్కారి గారికి చెప్తే వారు ఫ్లై ఓవర్ కు ఇరువైపులా రోడ్ల నిర్మాణానికి డబ్బులు మంజూరు చేస్తానని చెప్పారు. వినాయక చవితి లోపు ఫ్లైఓవర్ కింద ఉన్న రోడ్లను సిద్ధం చేసేందుకు పర్యవేక్షించాము.

## శ్రీ బాలాజీ నగర్ కాలనీ సంక్షేమ సంఘము పాలకవర్గము ఏకగ్రీవం

జయభేరి, ఎల్బీనగర్ :




శ్రీ బాలాజీ నగర్ కాలనీ సంక్షేమ సంఘము వారి, 2025 సర్వ సభ్యుల వార్షిక సమావేశము తేదీ 15 శుక్రవారము ఉ. 10.30 గంటలకుని నిర్వహించడము జరిగింది. ఈ సమావేశానికి బొలుగం రాజేశ్వర్ గౌడు సంఘ అధ్యక్షుల సభానిర్వహణకు సారథ్యం వహించారు, ఐ. కుమార స్వామి ప్రధాన కార్యదర్శి సంఘ వార్షిక నివేదిక, పాండు గౌడు కోశాధికారి సంఘ ఆర్థిక నివేదిక సమర్పణ చేయడం జరిగింది. అట్టి నివేదికల ఆమోదించిన తదుపరి ప్రస్తుతము పదవిలో ఉన్న సంఘ 6వ పాలకవర్గ సభ్యుల పధవీ కాలము ముగిసినదున, సంఘ ఉపనియమావళి (ByeLaw) ప్రకారం అధ్యక్షులచే చేపట్టబడిన ఎన్నికల ప్రక్రియ ద్వారా, ఈ క్రింది 15 మంది సభ్యులు నూతన అనగా, 7వ పాలకవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడము జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన సంఘ పాలకవర్గ సభ్యులలో, అధ్యక్షులు మినహా, మిగతా 14 మందికి వారి వారి అర్హతల ప్రాతిపధికన పాలకవర్గములోని వివిధ పదవుల నిర్వహణకు ఎంపిక చేయడము జరిగింది. అధ్యక్షులు బొలుగం రాజేశ్వర్ గౌడు, ఉపాధ్యక్షులు కె. గోపాల్ కిషన్ రావు, ఉపాధ్యక్షులు బి. పెంటయ్య, ప్రధాన కార్యదర్శి ఐ. కుమార స్వామి, కోశాధికారి జి. పాండు గౌడ్, నిర్వహణా కార్యదర్శి (అక్కౌంట్స్ నిర్వహణ) డి. వినోద్, సంయుక్త కార్యదర్శి డి. అరవింద్, సంయుక్త కార్యదర్శి యమ్. ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పి. జీవన్ గౌడ్, కార్యవర్గ సభ్యులు పి. వనజ, కార్యవర్గ సభ్యులు యమ్. యాదయ్య, కార్యవర్గ సభ్యులు బొలుగం సాయి నాథ్ గౌడ్, కార్యవర్గ సభ్యులు వి. అవినాష్, కార్యవర్గ సభ్యులు ఠాకూర్ వరణ్ సింగ్, కార్యవర్గ సభ్యులు బి . ఉష రాణి. తదనంతరం సంఘ అధ్యక్షుల సందేశములో, '1999లో సంఘ ఆవిర్భావము నాటి మొదటి పాలకవర్గ సమయం నుండి గత 26 సంవత్సరములుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా, గతములో పరిసర కాలనీల అన్నింటిలోకి పూర్తిగా వెనుకబడిన ఉన్న కాలనీ, ఈ రోజు మెరుగైన సౌకర్యాలున్న ప్రాంతముగా అభివృద్ధి చెందినది. గత 6' పాలకవర్గముల సమయంలో మన సంక్షేమ సంఘమ ద్వారా కాలనీ అభివృద్ధికి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు, సమస్యల పరిష్కారానికి జరిగిన విషేషకృషిలో సంఘ సభ్యులు అందజేసిన అవిరళ సహకారం సంఘ పాలకవర్గ సభ్యులకు స్ఫూర్తి ప్రదాతగా నిలచినదని తెలుపారు. ప్రస్తుతము కాలనీ సంక్షేమ సంఘమునకు నూతనముగా ఎన్నికైన 7వ పాలకవర్గము చేయు అభివృద్ధి కృషిలో సభ్యులు తప్పకుండా భాగస్వాములయి పూర్తి సహకారము అందించాలని కోరుతున్నాము'.

## హక్కుల్లో రాజీ లేదు

జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 15:

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం మరోసారి రాజుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల ఎవరికీ నష్టం జరగదని... ఈ ప్రాజెక్టుపై ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని ఈరోజు ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఈ అంశంపై ప్రతిస్పందించారు. కృష్ణా, గోదావరి నదులపై తెలంగాణకు ఉన్న హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు ప్రతి నీటి చుక్క కోసం తమ ప్రభుత్వం పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.నదీ జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి వల్లే తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కు అప్పగించారని విమర్శించారు. ఆనాటి ప్రభుత్వ నిర్ణయాల కారణంగానే ఈరోజు తెలంగాణ సాగునీటి హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలే తమకు అత్యంత ముఖ్యమని పునరుద్ఘాటించిన రేవంత్ రెడ్డి, పొరుగు రాష్ట్రంతో స్నేహపూర్వక సంబంధాలు కోరుకుంటామని, అయితే హక్కుల విషయానికి వస్తే మాత్రం వెనక్కి తగ్గేది లేదని గట్టిగా హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడటంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆయన భరోసా ఇచ్చారు. నెహ్రూ నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీశైలం, శ్రీరామ్ సాగర్ లతోనే మనకు నీళ్లు అందుతున్నాయని చెప్పారు. హైదరాబాద్ అంటే ఒక బ్రాండ్ అని... ఈ బ్రాండ్ ను మరింత ముందుకు తీసుకెళతామని అన్నారు. ప్రపంచ సుందరీమణుల పోటీలను హైదరాబాద్ లో నిర్వహించామని... ఈ సందర్భంగా పోటీలకు వచ్చిన వారికి తెలంగాణ ప్రత్యేకతలు చూపించామని తెలిపారు.

# ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్ర్యం

- నేటి బాలలే రేపటి పౌరులు
- సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- గుడిపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీనివాస్)
- చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా రాజు నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ
- ముఖ్యఅతిథిగా పాల్గొన్నా టీయూడబ్ల్యూజే (ఐజేయు) మఫిషియల్ జర్నలిస్టు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్

**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 15 :**

ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని, వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని, బ్రిటీషు బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పర్వదినం అని విద్యార్థులు బగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) మఫిషియల్ జర్నలిస్టు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని రాయికల్ గ్రామ సమీపంలో ఉన్న బూరగడ్డ తండాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలో గుడుపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీనివాస్) పాల్గొన్నారు. ఈ నెల 22న పద్మ విభూషణ్ మెగాస్టార్ హీరో చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వారోత్సవాలలో భాగంగా అఖిలభారత చిరంజీవి యువత మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు, షాద్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జరుపుల రాజు నాయక్ ఆధ్వర్యంలో గుడుపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీనన్న) చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు.




## మెగాస్టార్ చిరంజీవి భారతదేశం గర్వించదగ్గ హీరో.. రాజు నాయక్

మెగాస్టార్ చిరంజీవి భారతదేశం గర్వించదగ్గ నటుడు, సేవాగుణంలో ఆయనకు ఆయనే సాటి అని చిరంజీవి బాటలోనే మేమంతా ఆయన స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని జీవితంలో ఎదగాలంటే చిరంజీవిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుంటారని, బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంకు ద్వారా ఎంతో మందికి మేలు జరిగిందని ఎంతో మందికి ప్రాణాపాస్థితిలో ఉన్నవారికి సమయానికి రక్తం అందించి ప్రాణం పోశారని, చిరంజీవి రీల్ హీరోనే కాదు ఒక రియల్ హీరో అని చిరంజీవి అభిమానిని అని చెప్పుకోవడానికి గర్వంగా ఉందని అన్నారు. తన అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవికి అడ్వాన్స్ గా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే (ఐజెయు) రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ (రఘు), రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్, విద్యాకమిటి చైర్మెన్ మూడవత్ లింగం నాయక్, రవి నాయక్, రాజు నాయక్. దేవేందర్ నాయక్, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, జనసేన నాయకులు, మెగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరణ

- సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని భారత జాతి విముక్తి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

సమరయోధుల పోరాట బలం.. అమరవీరుల త్యాగఫలం.. బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం మన స్వాతంత్ర్య దినోత్సవం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కాప్రా, ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని భారత జాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు ఇది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శ్రీవాణి వెంకట్ రావు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి, పావని రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు, అధికారులు, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు



**జయభేరి, ఉప్పల్ :**

రామంతాపూర్ మెయిన్ రోడ్డులో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద,రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, సత్యనగర్, కెసిఆర్ నగర్, శ్రీరామణపురం, చర్చి కాలనీ, దేవేందర్ నగర్ కాలనీ జాతీయ జెండావిష్కరణ చేసిన ఎంపీఆర్. ఉప్పల్ నియోజకవర్గం లో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించారు. కాలనీల్లో బస్తీ లలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి జెండాలను ఎగురవేయడం జరిగింది.





స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ లోని శ్రీనివాస హైట్స్ లో జరిగిన ఇండిపెండెన్స్ డే కార్యక్రమంలో బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ వారు క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాం క్యాన్సర్ హటావో దేశ్ కి బచావో అనే నినాదం తో కార్యక్రమం జరపడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిలుకనగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కాలని వాసులు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఉప్పల్**





## నారాయణ పాఠశాలలో కృష్ణాష్టమి.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జయభేరి, షాద్ నగర్ :**

షాద్ నగర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో కృష్ణాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో పూజలు నిర్వహించారు. పిల్లలు క్రిష్ణుడు, గోపికల వేషధారణలో ఎంతో అందంగా చూపరులను ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టడం కృష్ణుడికి నైవేద్యాలు సమర్పించడం వంటి సాంప్రదాయక కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కూడా అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాలలో అందరూ కలసి జాతీయ జెండాను విగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలతో, రెప రెప లాడుతున్న మువ్వన్నెల జెండాలతో పాఠశాల ప్రాంగణం అంతా ఎంతో ఆహ్లాదకరంగా మారిపోయింది.. విద్యార్థులు, ఉపాధ్యాయులు మన దేశం కొరకు పోరాడిన గొప్ప వీరుల గురించి స్మరించుకుంటూ పాటలు పాడారు, ఉపన్యాసాలు ఇచ్చారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏ జీ యం వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్స్ నితిన్ కుమార్ రెడ్డి, రీనా గుప్తా, మాధురి, ప్రిన్సిపాల్ మాధవి, ఏవో శ్రీధర్, ఏడి అనురాధ, వైస్ ప్రిన్సిపల్స్ సంధ్యారాణి, అనసూయ ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.







## గుర్తు తెలియని శవం

**జయభేరి, సిద్దిపేట :**

సిద్దిపేట 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 15 ఉదయం 10:30 గంటల సమయంలో సిద్దిపేట కోమటి చెరువు, దక్షిణ ద్వారం మత్తడి వద్ద, నీటిలో గుర్తుతెలియని మగ శవం గుర్తించబడినది. శవం నీటిలో బోర్ల పడి ఉన్నందున, ముఖ భాగములు పెదవులు, ముక్కు, చెవులు, కండ్లు చేపలు తినబడి, కుళ్లిపోయి ఉబ్బి ఉన్నది. ఆ వ్యక్తి వయసు అందాజ 40 సంవత్సరాలు వరకు ఉంటుంది. అట్టి శవం పై దుస్తులు డార్క్ గ్రే బ్లాక్ కలర్ నైట్ ట్రాక్ పాయింట్ ధరించి, ఆఫ్ హాండ్స్ కాలర్, పాకెట్ కలిగి ఉన్న పర్పుల్ కలర్ Tషర్ట్ ఉన్నది. మృతుని కుడి చేతికి మూడు వరసల జపమాల, రాఖీ కట్టబడి ఉన్నది. ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఎవరైనా శవం ను గుర్తుపట్టిన యెడల, సిద్దిపేట 1టౌన్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరుచున్నాము. మెసేజ్ ని వీలైనంత గ్రూపులలో ఫార్వర్డ్ చేసి, సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ వారికి సహకరించాలని కోరుతున్నాం.

## వాగులో పడి మహిళ మృతి



**జయభేరి, వెంకటాపురం, ఆగస్టు 14 :**

వెంకటాపురం వాగులో పడి మహిళ మృతి చెందిన ఘటన వెంకటాపురం మండలంలో గురువారం చోటుచేసుకుంది.మండలంలోని పాత్ర పురం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఇర్ప లక్ష్మి (60) ఆవులను వాగు దాటిస్తున్న క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న నీళ్ల ప్రవాహంలో గల్లంతయింది.కాగా కుటుంబ సభ్యులు వెతకగా ఉదయం 9 గంటల సమయంలో వాగులో మృతదేహంగా కనిపించింది. మృతురాలి భర్త పెంటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక తాసిల్దార్ వేణుగోపాల్ మీడియా కు ఒక ప్రకటనలో తెలిపారు. మృతురాలు ఇర్ప లక్మి ఆశా వర్కర్ గా విధులు నిర్వహిస్తూ ఉంది. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు పత్రిక ముఖంగా కోరుతున్నారు.

## యువత తమలోని టాలెంట్ ను పదును పెట్టుకోవాలి

- సింగింగ్ డబ్బింగ్ రంగాలలో ప్రతిభ చూపించిన యువ కళాకారిని మనం ఫౌండేషన్ చక్రవర్తి.. అపర్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎక్కలూరి వరలక్ష్మి..

**జయభేరి, హైదరాబాద్ :**






మనం బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధాన కార్యక్రమంలో యువ కళాకారిని ఎక్కలూరి వరలక్ష్మి గాయనిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్ గా ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు అవార్డుతో సత్కరించి అభినందనలు అందించారు ఫౌండేషన్ ప్రతినిధులు. ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ చక్రవర్తి అలాగే అపర్ణ గారి చేతుల మీదుగా ఎక్కలూరి వరలక్ష్మి అవార్డుతో పాటు సర్టిఫికెట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ యువతలో స్కిల్ ఎక్కువగా ఉంటుంది. వారి స్కిల్ టాలెంటును పదును పెడితే భవిష్యత్తు బంగారు బాటగా మారుతుంది. అందుకు నిదర్శనంగా ఎక్కలూరి వరలక్ష్మి సింగింగ్ డబ్బింగ్ ఆయా రంగాలలో కళాకారినిగా ప్రథమ స్థానంలో నిలిచి యువతకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఈ సందర్భంగా ఎక్కలూరి వరలక్ష్మి మాట్లాడుతూ.. ఈ అవార్డు, సర్టిఫికెట్ రావడం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. అలాగే మనం ఫౌండేషన్ ప్రతినిధులకు, అపర్ణ మేడంకి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ కోనసీమలో అరుదైన ఆనంద ఘట్టం

- ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు జన్మ

**జయభేరి, కొత్తపేట:**

అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలోని భాస్కరా పిల్లల ఆసుపత్రిలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. అమలాపురం ఈదరపల్లికి చెందిన కుంపట్ల దుర్గ - సతీష్ దంపతులకు పెళ్లయి రెండు సంవత్సరాలైనా సంతానం కలగలేదు. తదుపరి, వారు కొత్తపేటలోని భాస్కరా చిల్డ్రన్స్ ఐవీఎఫ్ ఆసుపత్రి డాక్టర్ ప్రదీప్తి కరణను సంప్రదించగా, ఆమె వైద్యంతో గర్భధారణ సాధ్యమైంది. స్కానింగ్లో ఒకే గర్భంలో ముగ్గురు పిల్లలు ఉన్నట్లు గుర్తించి, ఇది కొంత ప్రమాదమని వైద్యులు హెచ్చరించారు. అయితే తల్లిదండ్రులు ధైర్యంగా ముందుకు వచ్చారు. ఎనిమిదో నెలలో నొప్పులు రావడంతో, డాక్టర్ ప్రదీప్తి కరణ బృందం ఆపరేషన్ చేసి సురక్షితంగా ముగ్గురు పసికందులను బయటకుతీశారు. మొదట అమ్మాయి. తరువాత అబ్బాయి. చివరిగా అమ్మాయి పుట్టింది. ప్రస్తుతం తల్లి, పిల్లలు క్షేమంగా ఉన్నారు. పిల్లలను అదే ఆసుపత్రిలోని పిల్లల వైద్యులు మెంటే శ్రీధర్ ప్రత్యేక పర్యవేక్షణలో పరిశీలిస్తున్నారు.ఇదే ఆసుపత్రిలో గతంలో కూడా ఒకే కాన్పులో ముగ్గురు అమ్మాయిలు పుట్టిన సంఘటన చోటుచేసుకుంది.తాజాగా ముగ్గురు పిల్లలు పుట్టడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి

- భర్తకు గాయాలు

**జయభేరి, వికారాబాద్:**

యాలాల్ మండలం కోకట్ మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగింది. కారు... టీవీఎస్ ఎక్సెల్ బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. బైక్ పై ఉన్న కందెనెల్లి గ్రామానికి చెందిన దంపతులలో భార్య పల్లె పెద్దమ్మ (50)అక్కడికక్కడే మృతి చెందింది. భర్త అంతప్పకు గాయాలు అయ్యాయి.

# మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

✍ జయభేరి, పరవాడ:



పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా కార్యాలయం ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు జెండా ఎగురవేసి,భరత జాతి విముక్తి కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలేసిన త్యాగధనుల పోరాట ఫలం మన స్వేచ్ఛా భారతం.

ఈ పండుగ వేళ ఆ దేశభక్తుల త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ముందుగా వందేమాతర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ మన భారతదేశం తన స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 15న ఘనంగా జరుపుకుంటుంది. ఈ రోజు మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు బ్రిటిష్ వలసపాలకుల నుంచి విముక్తి పొంది, స్వయం ప్రతిపత్తిని సాధించిన రోజు ఈ రోజు మన దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది అన్నారు.

మహాత్మా గాంధీ,నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, కొమరం భీమ్, చంద్రశేఖర్ ఆజాద్ లాంటివారు బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించడంతో స్వాతంత్యం వచ్చిందని వీరందరినీ స్మరించుకోవాలని తెలిపారు. అనంతరం ఆటలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపీడీఓ రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్,వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మాజీ ఆర్ఈసీఎస్ చెర్మెన్ చల్ల కనకరవు, ఎంఈవో దివాకర్, పంచాయతీ కార్యదర్శి మురళి పట్నాయక్, వార్డు మెంబెర్లు పైల వెంకట రావు, పైల హరీష్ మరియు పైల రాధాకృష్ణ ,పైల పైడం నాయుడు, వర్రీ హరి, ప్రభుత్వ అధికారులు, పిల్లలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో జాయ్ జమీనా

✍ జయభేరి, విశాఖపట్నం:

జాయ్ జమీమా కేరాఫ్ వైజాగ్. అందంతో వల వేసి లోకల్ నుంచి ఎన్ఐఆర్‌ల వరకు ఉచ్చులో దింపి వసూళ్లకు పాల్పడే జమీమా మళ్లీ అరెస్ట్ అయింది. ఇప్పుడు పోలీసుల రిమాండ్‌లో ఉంది. విశాఖలోని నాలుగు వేర్వేరు పీఎస్‌లలో జమీమాపై కేసులు నమోదయ్యాయి. ఈ మధ్యే బెయిల్‌పై విడుదలైన జమీమాను, మరోసారి అరెస్ట్ చేశారు పోలీసులు.జమీమా బాధితులు విశాఖతోపాటు ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లో కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఆమె వల్ల జీవితాలు నాశనం అయ్యాయని.. కొందరు ఆత్మహత్యయత్నాలు కూడా చేసినట్లు తమ వద్ద సమాచారం ఉందంటున్నారు పోలీసులు. సమాజంలో మర్యాద పోతుందని ఇంకా చాలామంది బాధితులు ఫిర్యాదు చేసేందుకు జంకుతున్నారని.. వారు బయటకు వస్తే వివరాలు గోప్యంగా ఉంచి.. ఆమెపై కేసు నమోదు చేస్తామని.. విశాఖ సీపీ శంకబ్రత బాగ్చి వెల్లడించారు.

## కొనసాగుతున్న అల్ప పీడనం

- ఆరు రోజుల పాటు వర్షాల అవకాశం



✍ జయభేరి, విశాఖపట్నం:

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం దక్షిణ ఒడిస్సా ఉత్తర కొస్తా మీదుగా కొనసాగుతోందని విశాఖ వాతావరణ శాఖ అధికారి తెలిపారు.దీనికి ఉపరితల ఆవర్తనం ద్రోణి పశ్చిమ వాయువ్య దిశగా కొనసాగుతుందని,రుతుపవనాలు ప్రభావం,మరో అల్పపీడన ప్రభావం మూడు ద్రోణుల ప్రభావం కొనసాగుతోందని,దీని కారణంగా పలు ప్రాంతాల్లో ఆరు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశారు. కొస్తా జిల్లాల పరిదిలో ఉన్న ఓడ రేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.

## ఈ నెల 16 న అమెరికా తెలుగు సాహితీ సదస్సు

✍ జయభేరి, విశాఖపట్నం:

14వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు జరుగుతుందని పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. అమెరికాలో ఈ నెల 16న హోస్టర్స్ ఇండియా హౌస్ లో రెండు రోజులపాటు సదస్సు జరుగుతుందని చెప్పారు.ఏయూ హిందూ బలంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదస్సు వివరాలను తెలిపారు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుందని,ఈ సదస్సులో ఉపాధ్యాయులకు సత్కారం ఆర్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అభివృద్ధికి శాశ్వత నిధి సాహితీవేత్తల ప్రసంగాలు పుస్తక ఆవిష్కరణలు జరుగుతాయని అన్నారు ఈ సదస్సులో ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్షిప్ కౌన్సిల్ జాతీయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్కు జీవన సాఫల్య పురస్కారం అందజేయనున్నట్లు చెప్పారు రెండు రోజులపాటు అమెరికాలో జరిగే ఈ సదస్సులో ఎన్నో అంశాలపై చర్చలు జరుగుతాయని లక్ష్మీప్రసాద్ తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా
- అభివృద్ధిని మరిచి దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు
- ఎన్ని దాడులు చేసిన వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం
- మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



✍ జయభేరి, డిండి :

డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం డిండి మండలం సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్ రావు శ్రీపతి బొడ్డయ్య, సురేందర్ రావు లను మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బిఆర్ఎస్ కార్యకర్తలలో అభద్రతా భావాన్ని పెంచేందుకు పన్నిన కుట్రలో భాగంగానే దాడులు చేయడం జరిగింది అని,ఈ కుట్రలు బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మస్థైర్యంను దెబ్బతియలేవు అని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు.గ్రామాలలో అభివృద్ధి చేయకుండా దాడులకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారు అని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులు చేయడం దారుణం అన్నారు.ఎన్ని దాడులు చేసిన వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన అన్నారు.ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

✍ జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 15 :



తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు, అన్ని గ్రామాల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి ,పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ బిక్షపతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ రెడ్డి, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం రమణ, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో కరస్పాండెంట్ దశరథ గౌడ్, పడాల హైస్కూల్లో హెచ్ఎం నర్సింహారెడ్డి,అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు, శ్రీ గురు రాఘవేంద్ర ఆటో యూనియన్ కార్యాలయంలో అధ్యక్షుడు గుండెబోయిన బలరాం, అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

✍ జయభేరి, సైదాపూర్ :



ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు నేలకొరిగి, తమ ప్రాణాలను తృచ్చ ప్రాయంగా వదిలిపెట్టి, మనందరికీ స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన ఈ శుభదినమే మన స్వాతంత్ర దినోత్సవం. దేశమంతటా ఘనంగా జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల శుభ తరుణంలో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దులపల్లి గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలో పలుచోట్ల జెండాను ఎగరవేయడం జరిగినది.



ఈ కార్యక్రమంలో భాగంగా డంపింగ్ యాడ్ వద్ద ఎంపీడీవో యాదగిరి, ఎంపీఓ కాజా బజీరుద్దీన్, ఎంపిఎం తిరుపతి, ఎంపీఓ రాణి, గ్రామ కార్యదర్శి రావుల శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ తాళ్లపల్లి సతీష్, గ్రామ మహిళా సంఘం సిఏలు కొడం హైమావతి, సునీత, సంఘ సభ్యులు జెండా పండుగను సంబరాలతో జరుపుకోవడం జరిగినది. గ్రామపంచాయతీ వద్ద గ్రామ సెక్రెటరీ రావుల శ్రీనివాస్ జండా ఎగరవేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, స్కూల్ పిల్లలు, టీచర్లు పాల్గొన్నారు.




## NCC ఎన్రోల్మెంట్ సెలక్షన్స్

✍ జయభేరి, దేవరకొండ :

MKR ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండ అటానమస్ లో NCC విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి అధ్యక్షతన 14.08.2025 నాడు ఉదయం 11 గంటల నుండి 5 గంటల వరకు 2025 26 విద్యా సంవత్సర విద్యార్థులకు NCC ఎన్రోల్మెంట్ (సెలక్షన్స్) జరిగినవి. ఈ సెలక్షన్స్ లో క్యాడేట్స్ కి శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించి, అనంతరం రిటైన్ టెస్ట్ నిర్వహించి పాసైన క్యాడెడ్స్ 35 మందిని సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ రమావత్ రవి తో పాటు, NCC 31 B నల్గొండ సుబేదార్ మేజర్( S.M )మాధవరావు గారు, సుబేదార్ కొమ్ము మల్లయ్య ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ &NCC CTO G. కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్. C. లింగమయ్య, తో పాటు PI స్టాఫ్, NCC క్యాడేట్స్ అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

## ఫోటో, వీడియో గ్రాఫర్ల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఫోటో మరియు వీడియో గ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానుగుల ఆంజనేయులు, జయ రాములు, భాస్కర్, మణిదీప్, సందీప్, సముద్రాల వేణు, ఇక్బాల్, గిరి, హర్షద్ ,గోపాల్, సలీం, రాము, ఆంజనేయులు, సింధు శ్రీను, హనుమంతు, రాజు, మహేష్, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



✍ జయభేరి, దేవరకొండ :

విలేజ్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 79.వ స్వతంత్ర దినోత్సవంను కంప్యూటర్ ,టైలరింగ్ బ్యూటీషన్ సెంటర్ లలో VDS ఫౌండర్ Dr P. రామయ్య జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది మరియు శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత లావుడి బాషా చౌహాన్ N రవి N శాంతి చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



✍ జయభేరి, కొండమల్లేపల్లి :

మండల పరిధిలోని గుమ్మడవల్లి ప్రభుత్వ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు డ్రీమ్ హోమ్స్ తరుపున మెడల్స్ డిక్షనరీ ఎగ్జామ్ ప్యాడ్స్ బహుమతులు అందించిన ఇంజనీర్ షేక్ ఫయాజ్. అనంతరం విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను అభినందించింది శాలువ జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యురాలు రేణుక, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, యువజన నాయకులు శంకర్, గిరి, నరసింహ, శ్రీశైలం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న మంత్రి ఆనం

✍ జయభేరి, తిరుపతి:

తిరుపతి తారకరామా స్టేడియంలో 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్సీబాలి కళ్యాణ్ చక్రవర్తి ,స్థానిక శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు,ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, మునిసిపల్ కమిషనర్ మౌర్య, డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు అధ్యక్షుడు NVT సభ్యులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు. అనంతరం SBI దేవరకొండ శాఖ నందు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల భవనమునందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఒక వ్యక్తి లేదా సమూహం సమాజంలో వివక్ష లేదా పక్షపాతం లేకుండా జీవించగలగడం. స్వాతంత్ర్యం అనేది ఒక వ్యక్తి లేదా సమూహం తమకు తాముగా నిర్ణయాలు తీసుకోవడానికి మరియు వారి జీవితాలను నియంత్రించడానికి అవసరమైన హక్కు. ఇది వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధికి మరియు సంక్షేమానికి చాలా ముఖ్యమైనది అన్నారు. స్వాతంత్రం తెచ్చే పెట్టిన అమరవీరులని మరవ రాదని దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు.

## జిల్లా ఉత్తమ డిప్యూటీ తహసిల్దార్ గా అవార్డు



**జయభేరి, దేవరకొండ :**

విధి నిర్వహణలో క్రమశిక్షణ సమయాభావన అంకితభావంతో పనిచేస్తూ ప్రజలందరి మన్ననలు పొంది 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నల్గొండలో రాష్ట్ర మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ డిప్యూటీ తహసిల్దార్ (నాయబ్ తహసీల్దార్) గా అవార్డు పొందిన మొహమ్మద్ అయ్యుబ్ ఖాన్ కి పలువురు హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేసినారు.

## శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నాల్గవ శుక్రవారం అమ్మవారికి అభిషేకం శివునికి అభిషేకం సామూహిక కుంకుమ పూజలు ఆలయ ప్రధానార్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ శిష్య బృందం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించినారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఈనెల 17,18 వ తేదీలలో అమ్మవారికి స్వర్ణ రథం అంగరంగ వైభవంగా నిర్వహించే కార్యక్రమం ఉన్నది. ఈ కార్యక్రమంకు భక్తులు అందరూ విచ్చేసి విజయవంతం చేయవలసిందని ఆలయ కమిటీ వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- లక్ష్మీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ లో జెండా ఆవిష్కరణ



**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 15 :**

79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్నగర్ పట్టణము లోని లక్ష్మీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రఘుపతి మాట్లాడుతూ; భారత స్వాతంత్రం కోసం పోరాడిన పోరాట యోధులకు జోహార్లు అని ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితమే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. భారత స్వాతంత్ర పోరాటం కోసం వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చివరి వరకు పోరాడి జన్మభూమిలో ప్రాణాలు విడిచిన అమరులకు జోహార్లు అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నతమైన చదువును అభ్యసించి అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. దేశం కోసం సేవ చేస్తున్న వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని వారు కూడా దేశం కోసం సేవభావంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రఘుపతి, ప్రిన్సిపల్ శ్వేత, దయానా, ఇంచార్జ్ నరసింహ, ట్యూటర్ జయ భారతి, శ్రీలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశమంటే మనకోసం త్యాగం చేసిన మట్టి.. మనసు

**జయభేరి, హైదరాబాద్ :**

పిల్లలు పాఠశాలలో గడిపే కాలం వారి జీవితానికి పునాది. ఈ కాలంలో వారు నేర్చుకునేది కేవలం పాఠ్యాంశాలు మాత్రమే కాదు, మనిషిగా ఎలా ఉండాలో, సమాజానికి ఎలా ఉపయోగపడాలో కూడా. మన దేశం పట్ల ప్రేమ, గౌరవం, బాధ్యత.. ఇవి బాల్యంలోనే విత్తనం వేసినట్టే పెంపొందించాలి. ఆ విత్తనం పెరిగి పెద్ద చెట్టుగా మారినప్పుడు మాత్రమే, నిజమైన దేశ భక్తి పుష్పిస్తుంది.

**తల్లిదండ్రుల పాత్ర..**
**మొదటి పాఠశాలే దేశభక్తి పాఠశాల**

ప్రతి ఇంటి వాతావరణమే పిల్లలకు మొదటి పాఠశాల. తల్లిదండ్రులు చేసే ప్రతి చర్య, ప్రతి మాట, పిల్లల మనసులో ముద్రవేస్తుంది. ఉదాహరణకు, గది శుభ్రం చేయడం, ఆహారాన్ని వృథా చేయకపోవడం, నీటిని జాగ్రత్తగా వినియోగించడం వంటి అలవాట్లు చిన్న పాటి పనుల్లా కనిపించినా, ఇవి దేశభక్తి భాగమని పిల్లలకు వివరించాలి. ఎందుకంటే దేశానికి మేలు చేసే పనులు చిన్నవి, పెద్దవి అనే తేడా ఉండదు. తల్లిదండ్రులు ఇంట్లో దేశ చరిత్ర గురించి మాట్లాడడం, మహనీయుల జీవితాలను చెప్పడం, వారి త్యాగాలు వివరించడం చాలా అవసరం. పాఠశాల పుస్తకాలకే పరిమితం కాకుండా, నిజజీవిత ఉదాహరణలు ఇవ్వాలి. ఊర్లో సామాజిక సేవ చేసిన వ్యక్తి గురించి చెప్పడం, స్థానిక సమస్యలపై చర్చించడం, వాటి పరిష్కార మార్గాలపై ఆలోచింపజేయడం పిల్లలలో చురుకుదనం, సమాజం పట్ల బాధ్యతను పెంచుతుంది.

**ఉపాధ్యాయుల ప్రేరణ.. బోధనలో విలువల విత్తనం**

పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించేది కేవలం సబ్జెక్ట్ కాదు, జీవన విధానం కూడా. ఒక మంచి ఉపాధ్యాయుడు తన మాటలతో, ప్రవర్తనతోనే విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తాడు. ఉదాహరణకు, పాఠం చెప్పేటప్పుడు స్వచ్ఛత, నిజాయితీ, సహకారం, క్రమశిక్షణ వంటి విలువలను కలిపి చెప్పడం వల్ల విద్యార్థులు చదువుతో పాటు జీవనపాఠాలు నేర్చుకుంటారు.
పాఠశాలలో చిన్నచిన్న కార్యక్రమాలు.. ఉదాహరణకు, చెట్లు నాటడం, పాఠశాల ప్రాంగణం శుభ్రపరచడం, సహచరులకు సహాయం చేయడం వంటి పనులను అలవాటు చేయాలి. ఇవి పిల్లల్లో దేశసేవ భావనను సహజంగానే పెంపొందిస్తాయి. ఉపాధ్యాయులు ప్రతీ తరగతి ప్రారంభానికి ముందు ఒకటి రెండు నిమిషాలు దేశ చరిత్రలోని ప్రేరణాత్మక సంఘటనలు చెప్పడం వల్ల పిల్లలలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి రెండూ పెరుగుతాయి.





**డా. చిటికెన కిరణ్ కుమార్**
ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు
ఐ బి ఆర్ ఎఫ్ సభ్యులు
సెల్: 9490841284

**విద్యార్థుల అలవాట్లు..**
**చిన్న పనులే పెద్ద మార్పులు**

విద్యార్థులు దేశానికి కృతజ్ఞత చెప్పే సరళమైన మార్గం తమ ప్రతిభను సమాజానికి ఉపయోగపడేలా మార్చుకోవడం. చదువులో మెరుగ్గా రాణించడం, తమ పరిజ్ఞానాన్ని ఇతరులతో పంచుకోవడం, సహచరులను ప్రోత్సహించడం ఇవన్నీ భవిష్యత్తులో దేశానికి బలం అవుతాయి. దేశభక్తి అనేది కేవలం యుద్ధరంగంలోనే కాదు, సాధారణ జీవనంలో కూడా చూపవచ్చు. సమయపాలన, నియమాల పట్ల గౌరవం, ప్రజా వనరుల సంరక్షణ, పెద్దలను గౌరవించడం.. ఇవి అన్నీ దేశానికి మేలు చేసే లక్షణాలు.

**ప్రతిరోజు ఆచరణ..**
**దేశభక్తి యొక్క నిజమైన పరీక్ష**

దేశం పట్ల ప్రేమ ఒక్కరోజు చేసే కార్యక్రమంతో పరిమితం కాదు. అది ప్రతిరోజూ మన ఆచరణలో ఉండాలి. ఉదాహరణకు, రహదారిపై చెత్త వేయకుండా ఉండటం, ఎలక్ట్రిసిటీని వృథా చేయకపోవడం, రోడ్డు నియమాలు పాటించడం.. ఇవన్నీ మన దేశాన్ని మెరుగుపరచే చిన్నచిన్న చర్యలు. పిల్లలకు ఈ విషయాలు చెప్పేటప్పుడు, అవి బలవంతంగా కాకుండా, సహజంగా అలవాటుగా మారేలా చెప్పాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలు అందరూ కలసి పని చేస్తేనే, పిల్లల్లో దేశభక్తి శాశ్వతంగా నిలుస్తుంది. దేశభక్తి ఒక పండుగలా కాకుండా, జీవిత విధానంగా మారాలి. మనలో ప్రతి ఒక్కరూ తన తన స్థాయిలో దేశానికి మేలు చేసే పనులు చేస్తే, రేపటి భారతం మరింత వెలుగొందుతుంది. మనం మన పిల్లలకు ఇచ్చే గొప్ప బహుమతి మంచి విద్య మాత్రమే కాదు, మంచి పౌరుడిగా తీర్చిదిద్దడం కూడా. ...

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మైక్ సెట్ బహూకరణ

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 15 :**

తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 2001 సంవత్సర పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు 35 వేల రూపాయల విలువగల మైక్ సెట్ ను శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నీరజ మాట్లాడుతూ.. పాఠశాలకు దాతలు మైక్ సెట్ బహూకరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మైక్ సెట్ దాతలు రేకల పోచయ్య, భూక్య రవీందర్ నాయక్, శంకర్ నాయక్, వెంకటేశం, చిక్కబాబు, డి బాబు, ఎండి బాబర్, ఇంద్రపాల శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1978 79 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మైక్ సెట్ బహూకరించిన దాతలు బి ప్రభాకర్, పి శ్రీరాములు, పి పురుషోత్తం, వీర రవికుమార్, జే రామ్మోహన్, కే సత్తయ్య, టి కృష్ణ, వీర రమేష్ పాల్గొన్నారు. తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బెజ్జనమైన మణికంఠ జ్ఞాపకార్థం అతను చదువుకున్న 2013 14సంవత్సర 10వ తరగతి పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 27 మంది విద్యార్థులకు స్టడీ చేర్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



**ప్రభుత్వ పాఠశాలలకు బహుమతులను అందజేసిన మెరుగు సురేష్.**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త మెరుగు సురేష్ మండలంలోని తుర్కపల్లి, తిరుమలపురం, కొండాపురం, ములకలపల్లి, మల్కాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో ఆగస్టు15 సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మున్సిపల్ కార్మికులకు ఉత్తమ సేవా బహుమతులు
- వేడుకలలో పాల్గొన్న మాజీ ప్రతాప్ రెడ్డి రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది

**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 15 :**

ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు నేలకొరిగి, తమ ప్రాణాలను తృచ్ఛ ప్రాయంగా వదిలిపెట్టి, మనందరికీ స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన ఈ శుభదినమే మన స్వాతంత్ర దినోత్సవం. దేశమంతటా ఘనంగా జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల శుభ తరుణంలో పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో అత్యుత్తమ సేవలు అందించిన 5గురికి ఉత్తమ సేవకు గాను 5000 రూపాయల బహుమతి ప్రధానం చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీత, వివిధ రాజకీయ పార్టీల నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామం పెద్ద తండా ప్రాథమిక పాఠశాల యందు RK సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినం పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా Rk సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క మహత్తర కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందనీ నేటి కాలంలో తెలిసి తెలియని వయ్యస్సులో పిల్లలకు వస్తున్న వ్యాధులకు ఒక కారణం ప్లాస్టిక్ వాడడం అని అలాంటి వాటికీ దూరంగా ఉంచడం మన బాధ్యత, అదేవిదంగా పకృతి కాలుష్య నివారణకు మన వంతుగా అందరు సహాయం చేయాలనీ సూచించి, పాఠశాల ప్రాథనొపధ్యాయులు ఎల్లయ్య కి సన్మానం చేసి జ్ఞాపికను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ముసిని అంజి, ఉప అధ్యక్షులు ఎండీ అన్వార్, కరాటే మాస్టర్ చిత్తనూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, జానకి రామ్, రామావత్ రాజా, ఎండీ మాకబుల్, కొండ ప్రేమాకుమార్, టీ ప్రతాప్, గుండాల వెంకట్ యాదవ్, మాస్టర్ జగన్, జక్కుల లింగం, గ్రామ మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## భాజపా ఆఫీస్ లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండల కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ ఆఫీస్ లో 79 వ స్వతంత్ర దినోత్సవం దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, నేనావత్ అంజి నాయక్, ST మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి , మండల ఉపాధ్యక్షులు కడారి రాజు ,గుండాల అంజయ్య ,రెడ్డి శంకర్ చండీశ్వర్ ,దసరు నాయక్ ,లచ్చిరాం నాయక్ ,దర్శనం శ్రీను ,మావిళ్ళ శివ, నేనావత్ రవి నాయక్, వెంకట్ ,ఎర్ర యాదయ్య, ఎర్ర బిక్షపతి ,లక్ష్మణ్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు



**జయభేరి, చందంపేట :**

చందంపేట మండలం గాగిలాపురం గ్రామంలో చర్చి నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పథకాన్ని ఎగురవేసి దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు చందంపేట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య యాదవ్, PACS చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శంకర్ నాయక్, మాజీ ఎంపీటీ రామకృష్ణరెడ్డి ,మాజీ సర్పంచ్ మాసారం ఆనంద్, నాగిళ్ల క్రిస్టఫర్, విజయ్, పిలిప్, రాజు, గుండాల వెంకట్ యాదవ్, నక్క సంజీవ యాదవ్, (RMP) నక్క యల్లయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, మాసారం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి




**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 15 :**

79వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తుర్కపల్లి మండల ఆర్ ఐ జహంగీర్, ములకలపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు లకు ప్రశంస పత్రాలను తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు అందజేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నిక గులాబీకే మొగ్గు

✍ జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 15:



తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. గతేడాది కూడా కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక జరిగింది. ఇది కూడా బీఆర్ఎస్ స్థానమే. కానీ, ఉప ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌ను కూడా తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ చేస్తోంది. నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ సర్వే ప్రకారం, ప్రజల అభిప్రాయాలు, పాలక పార్టీపై సంతృప్తి, అభ్యర్థులు ఎవరే ఆసక్తిని చాలా మంది కనబర్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా అధికారంలో ఉంది. సర్వే ప్రకారం, రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి విషయంలో 28.40% మంది మాత్రమే మద్దతు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీ, తులం బంగారం, రూ.4 వేల పెన్షన్, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు అమలులో లోపాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు. 'అప్పులు' అనే సాకుతో ఈ హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లో విద్యుత్ కోతలు, తాగునీటి కొరత, రోడ్ల గుంతలు, వీధి లైట్ల సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు ప్రజల అసంతృప్తికి కారణాలుగా నిలుస్తున్నాయి.సర్వే ప్రకారం, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి సునీతమ్మకు 46.60% మంది మద్దతు తెలిపారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యురాలిగా సునీతమ్మకు సానుభూతి ఓట్లు లభించే అవకాశం ఉంది. గోపీనాథ్ గతంలో ఈ నియోజకవర్గంలో మూడుసార్లు విజయం సాధించడం, స్థానికంగా ఆయనకు ఉన్న పట్టు ఈ అనుకూలతకు కారణం. కాంగ్రెస్ నుంచి అజారుద్దీన్, నవీన్‌యాదవ్ టికెట్ ఆశిస్తున్నారు. ఈ సర్వేలో అజారుద్దీన్‌కు 22.72%, నవీన్ యాదవ్‌కు 15.90% మద్దతు లభించింది. అజారుద్దీన్‌కు ముస్లిం సామాజిక వర్గం నుంచి బలమైన మద్దతు ఉంది, అయితే నవీన్ యాదవ్ కుల, మత, పార్టీలకు అతీతంగా స్థానికంగా మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. కాంగ్రెస్‌లోఇద్దరి మధ్య టికెట్ కోసం పోటీ ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక కీలకం కానుంది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 4.54% మద్దతు ఉండగా, 12.5% మంది తమ అభిప్రాయం వెల్లడించకపోవడం గమనార్హం.సర్వేలో 65.90% మంది బీఆర్ఎస్ మేనిఫెస్టో హామీలను అమలు చేయగల సామర్థ్యం కలిగి ఉందని భావించారు. కాంగ్రెస్‌కు 17.04%, బీజేపీకి 3.40% మద్దతు లభించగా, 13.65% మంది ఈ అంశంపై నిర్ణయానికి రాలేదు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యం ఈ అభిప్రాయానికి బలం చేకూర్చింది. కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో నమ్మకం తగ్గడం ఈ ఫలితాల్లో స్పష్టమవుతోంది. ఇక పార్టీల పరంగా చూస్తే బీఆర్ఎస్‌కు 44.91%, కాంగ్రెస్‌కు 37.33% మద్దతు ఉంది. ఇతర పార్టీలకు 0.55%, నోటాకు 0.85% మద్దతు తెలిపారు. కానీ 13.02% మంది తమ అభిప్రాయాన్ని తెలపలేదు. బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు, గత పాలన ఘనతలు అనుకూల కారకాలుగా ఉన్నాయి. అయితే, కాంగ్రెస్ అధికారంలో ఉండటం, స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకునే అవకాశం దానికి బలం చేకూర్చుతోంది. ప్రజల్లో ఒక వర్గం 'అధికార పార్టీకి ఓటు వేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి' అనే భావనలో ఉంది.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి



దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో ఘనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా వందన కార్యక్రమంలో అల్లు అరవింద్, సాయి ధరమ్ తేజ్, సుస్మిత, మెగా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశారు. ప్రతి భారతీయుడికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మన పూర్వీకులు సాధించిన ఈ విలువైన స్వాతంత్ర్యాన్ని ఆనందంగా జరుపుకుందాం. ఈ స్వేచ్ఛ మన ప్రతిభ, అభివృద్ధికి బలాన్ని ఇచ్చి, మన దేశం ఎప్పటికీ ముందుకు సాగడానికి దోహదం చేయాలి. జై హింద్.

## చిత్స్వరూప!


ఆ.వె. నాలుగేండ్లు దాటె నా సతి మరణించి
బ్రతుకు చుంటి నిచట బ్రహ్మ రాత
తప్పదెవరి కైన; తప్పించు కోలేము
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

తే.గీ. కష్టముల యందె తెలియును కానివారు
అయిన వారెవ్వ రనియును అసలు
నిజము
ఎరిగితిని అందరిని;ఇపుడేమి జేతు?
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

ఆ.వె. కష్టములును అవియె కలుగ జేయుచు
నుండు
అనుభవాలు కొన్ని ఆర్తి నొసగి
తొలగిపోక మదిని తొలుచుచు నుండును
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. ఎవరి సానుభూతి ఇచట నాకు వలదు
బంధమేల నింక బ్రతుకు నందు
ఆత్మ యందున పరమాత్మ నే దర్శింతు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. పుణ్యమెంతొ జేసి పుట్టియు నేనింక
మనుజ దేహమందు మసలినాను
ఇంక నీవెదిక్కు ఈశ్వరా బ్రోవరా!
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!



✍ జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734

## షాద్ నగర్ ఏసీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్
- జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించిన పోలీసులు

✍ జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 15 :



షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాను పట్టణ సిఐ విజయ్ కుమార్ ఎగురవేశారు. అంతకుముందు ఏసిపి కార్యాలయంలో ఏసిపి లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఎగరవేశారు. త్రివర్ణ పథకానికి పోలీసు అధికారులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ;ఎన్నో పోరాటాల ఫలితంగానే దేశానికి స్వతంత్రం వచ్చిందని వివరించారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. దేశ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన యోధులను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## టీడ్కో కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ సంబరాలు

✍ జయభేరి, పరవాడ:



అఖిలభారత ప్రజా తంత్రమహిళా సంఘం ఆధ్వర్యంలో ఐద్వా.టీడ్కో కాలనీలో 79వ స్వతంత్ర దినోత్సవ సంబరాలు జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినా ఈరోజుకి మహిళలకి స్వేచ్ఛ. స్వతంత్రం ఎక్కడా లేదని ఈరోజుకి మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని మహిళా సాధికారత అని ఈ ప్రభుత్వాలు గొప్పలు చెప్తున్నాయి అని అన్నారు. ఇలా కాకుండా అందుకని ఈ ప్రభుత్వాలు మహిళలకు ఉపాధి కల్పించాలని కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 33% రిజర్వేషన్ మహిళలకు ఇవ్వాలని చట్టసభల్లో ఆమోదం చేయాలని అప్పుడే మహిళాలకు ప్రజలకు స్వచ్ఛగా స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం,మండల ప్రెసిడెంట్ మన్యాల బంగారమ్మ,సెక్రెటరీ తుంపాలఅన్నపూర్ణ,కమిటీ సభ్యులు సీత, లక్ష్మి, కనకమహాలక్ష్మి, మంగ, సునీత, సరోజినీ, లక్ష్మి,బేగం, రాంబాయి, శ్రావణి, సాయి వెంకటి, నాగదేవి ,రాజకుమారి, సుధా, గోపాల్ రావు,లక్ష్మి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో టెన్త్ టాపర్లకు నగదు ప్రోత్సాహం అందించిన టీడీపి నాయకులు

✍ జయభేరి, పరవాడ :



మండల కేంద్రం పరవాడ జడ్పీ బాలుర హైస్కూల్లో టెన్త్ ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు పరవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వర్రి చంద్రశేఖర్ నగదు ప్రోత్సాహాన్ని అందించారు.
శుక్రవారం హైస్కూల్లో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం టెన్త్ పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ గా నిలిచిన పిల్లి మనోజ్ కు రూ.3 వేలు,సెకండ్ గా నిలిచిన గుర్రం పవన్ కు రూ 2 వేలు నగదును శేఖర్ అందజేసారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ పేదరికాన్ని జయించే ఏకైక సాధనం చదువొక్కటేనని,విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ప్రణాళికాబద్ధంగా చదివి భవిష్యత్తులో ఉన్నత విద్యావంతులుగా నిలిచి చదువు నేర్పిన గురువులకు,జన్మనిచ్చిన తల్లితండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షిస్తూ అందరికీ స్వాంతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొడ్డు అప్పలనాయుడు ,మండల తెలుగుయువత అధ్యక్షుడు పైల చిన అక్కునాయుడు,బండారు చిన్నంనాయుడు,ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించిన తెదేపా నాయకుడు పైలా

✍ జయభేరి, పరవాడ :

79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన పరవాడ బాలుర ఉన్నత పాఠశాలలో 10 వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ఉత్తమ విద్యార్థులను ప్రథమ(5000), ద్వితీయ(3000), తృతీయ(2000) విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పరవాడ గ్రామానికి చెందిన పైల రామచంద్రరావు కుమార్తె కావ్యశ్రీ పుట్టినరోజు పురస్కరించుకొని 10 వేలు రూపాయలు నగదును కావ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, పెద్ద చెరువు ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, బిజెపి నాయకుడు కూంద్రపు సోమునాయుడు, బండారు రాజు, పైల హరీష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నూరుకి శుభాకాంక్షలు తెలిపిన న్యూ ప్రెస్ క్లబ్ మీడియా సభ్యులు



✍ జయభేరి, పరవాడ :

పరవాడ మండలం టీడీపీ మండల నాయుకుడు,తానం సర్పంచ్ కన్నూరు వెంకటరమణ దేవి జన్మదిన వేడుకలు శుక్రవారం అయన స్వగృహం నందు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు.ఈ సందర్భంగా న్యూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లాలం కృష్ణారావు మాట్లాడుతూ కె.వి.ఆర్ ఇటువంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆయన ఎంచుకున్న రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో న్యూ ప్రెస్ క్లబ్ సెక్రటరీ పి.ఎస్ నాయుడు, గౌరవ అధ్యక్షులు పి జగదీశ్వరరావు, కసిరెడ్డి రాజు, పి. అక్కు నాయుడు, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు ఘనంగా స్వతంత్ర దినోత్సవ పండగ



✍ జయభేరి, పరవాడ:

జాతీయ పతాకం ప్రతి చేతికి అన్న ఉద్దేశ్యంతో సెంట్రల్ బోర్డు అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాలు మేరకు గత మూడు రోజులు పాటు స్కూల్లో చిన్నారుల దేశభక్తి గీతాలు, నృత్యలు చేస్తు జెండా పండగ చేసుకొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి మాట్లాడుతూ.. భరత జాతి విముక్తి కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలేసిన త్యాగధనుల పోరాట ఫలం మన స్వేచ్ఛా భారతం.ఈ పండుగ వేళ ఆ దేశభక్తుల త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవంను జరుపుకోవడం ఆనందంగా ఉంది అని చెప్పారు. మహాత్మాగాంధీ,నేతాజీ సుభాష్ చంద్రబోస్,సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, కొమరం భీమ్, వంటి స్వతంత్ర సమరయోధుల వేసాధారణ ఉన్న చిన్నారులను పాఠశాల సీఈఓ కె. నిశాంత్ అభినందనలు తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, చిన్నారుల పాల్గొన్నారు.

## పెన్షనర్స్ భవనంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సేవా సదనంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుక సందర్భంగా సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, కోశాధికారి పంగునూరు లింగయ్య లు జాతీయ పతాక ఆవిష్కరణ చేసినారు. జాతీయ గీతాలాపన చేసినారు. ఈ సమావేశం సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి,అంకం అంకం చంద్రమౌళి,కోశాధికారి పంగునూరు లింగయ్య మాట్లాడుతూ మన భారత దేశం స్వాతంత్రము కొరకు ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులు అర్పిస్తూ వారి త్యాగాలను కొనియాడినారు. ఈ సందర్భంగా సంఘ భవన నిర్మాణ నిధికి చనగాని ఈదయ్య రిటైర్డ్ స్కూలసిస్టెంట్ రూపాయలు 10,116 అందజేసినారు. వారికి ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ కృతజ్ఞతలు తెలియజేసినారు. మిత్రులు కర్నాటి వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఎస్, ఏ. యస్ నందులాల్ ASI.ఇరుగదిండ్ల జగన్ వెటర్నరీ గారలు భవన నిర్మాణ నిధికి విరాళాలు ప్రకటించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, ఉపాధ్యక్షురాలు పడమటి శాంతకుమారి, కార్యనిర్వాహక కార్యదర్శురాలు గంధం వసంత, కార్యవర్గ సభ్యులు గుమ్మడవల్లి కోటయ్య, ముషిని వీరయ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్‌త్రివిక్రమ్‌ల వినోదానికి శ్రీకారం

కెరీర్ ప్రారంభంలో త్రివిక్రమ్ కొన్ని సినిమాలకు మాటలు రాసినా.. ఆయన్ను డైలాగ్ రైటర్‌గా అగ్రస్థానంలో నిలబెట్టింది మాత్రం 'నువ్వునాకు నచ్చావ్' సినిమానే. ఆ సినిమాలో త్రివిక్రమ్ సంభాషణల్ని వెంకటేశ్ పలికిన తీరు జనం ఎన్నటికీ మరిచిపోలేరు. త్రివిక్రమ్ సంభాషణాచతురతనూ, ఆ అక్షరాల్లోని అందాన్నీ అద్భుతంగా ఆవిష్కరించారు వెంకీ. వాళ్లిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'మల్లీశ్వరి' సినిమాను కూడా అందుకు ఓ ఉదాహరణగా చెప్పొచ్చు. మళ్లీ ఇన్నాళ్లకు త్రివిక్రమ్ డైలాగుల్ని వెంకీ పలకనున్నారు.

అయితే.. ఈ సారి దర్శకుడు కూడా త్రివిక్రమే కావడం గమనార్హం. ఈ సినిమా పూజాకార్యక్రమాలు శుక్రవారం హైదరాబాద్‌లో జరిగాయి. ముహూర్తపు సన్నివేశానికి అగ్ర నిర్మాత డి.సురేశ్‌బాబు కెమెరా స్విచాన్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. స్వచ్ఛమైన వినోదం, లోతైన భావోద్వేగాలతో నిండిన కుటుంబకథగా ఈ సినిమా ఉంటుందని, త్రివిక్రమ్ కథాశైలి ద్వారా రూపుదిద్దుకున్న పాత్రలో వెంకటేశ్‌ని చూడటం ప్రేక్షకులకు నిజంగా ఓ కొత్త అనుభవమేనని మేకర్స్ చెబుతున్నారు. ప్రతిష్టాత్మ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ(చినబాబు) నిర్మిస్తున్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానున్నది.

# మొదలైన ఏడాదికే విడుదల?




మొదలైన ఏడాదికే ప్రభాస్ సినిమా విడుదలకావడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యమేనా? అంటే 'అసాధ్యం' అనే సమాధానమే వస్తుంది. కానీ దాన్ని సాధ్యం చేసే పనిలో బిజీగా ఉన్నారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. ప్రస్తుతం ది రాజాసాబ్, ఫౌజీ షూటింగుల్లో బిజీగా ఉన్నారు ప్రభాస్. వీటిలో 'ది రాజాసాబ్' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఈ ఏడాది లోపు 'ఫౌజీ' షూటింగును కూడా ప్రభాస్ కంప్లీట్ చేయనున్నారు. వచ్చే ఏడాదంతా ఆయన 'స్పిరిట్' సినిమాకే డేట్స్ కేటాయించారని ఇప్పటివరకూ వార్తలొచ్చాయి. కానీ అందులో ఏ మాత్రం నిజం లేదని సందీప్‌రెడ్డి వంగా టీమ్ చెబుతున్నారు. సందీప్ వర్కింగ్ స్టైల్ భిన్నంగా ఉంటుందనీ, ఇప్పటికే 'స్పిరిట్' ప్రీప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతున్నదని, బౌండ్ స్క్రిప్ట్‌తో ఆయన లొకేషన్లోకి ఎంటరవుతారని, షూటింగ్‌కి సందీప్ కేటాయించింది కేవలం ఆరు నెలలు మాత్రమేనని చిత్రబృందం పేర్కొన్నది. మిగతా ఆరు నెలల్లో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసి, సరిగ్గా షూటింగ్ మొదలైన ఏడాదికి 'స్పిరిట్'ని విడుదల చేసేందుకు సందీప్ ప్లాన్ చేశారట. నిజంగా ఇది డార్లింగ్ అభిమానులకు శుభవార్తే.



# అభినయంతో ఫుల్ మార్కులు..

ఆమె ఇప్పుడు టాలీవుడ్ క్రేజీ హీరోయిన్. తెలుగుతో పాటు హిందీ భాషల్లో వరుసగా సినిమాలు చేస్తోంది. ముంబయిలో పుట్టిన ఆమె ఏడేళ్ల వయసులోనే చైల్డ్ ఆర్టిస్టుగా బుల్లితెరకు పరిచయమైంది. పలు సూపర్ హిట్ సీరియల్స్ లో నటించి మెప్పించింది. ఇక 14 ఏళ్లకే సాంగ్ కంపోజ్ చేసింది. అలాగే 17 ఏళ్లకే బిగ్ బాస్ హౌస్ లోకి అడుగు పెట్టింది. తద్వారా ఈ రియాలిటీ షోలో పాల్గొన్న అతి పిన్న కంటెస్టెంట్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంది. దీని తర్వాత బాలీవుడ్ లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ కొన్ని రొమాంటిక్ సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులోనూ సుమారు 5 సినిమాలు చేసిందీ అందాల తార. కార్తికేయ, గోపీచంద్, అశ్విన్ బాబు వంటి క్రేజీ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు పెద్దగా ఆడలేదు. కానీ నటిగా మంచి మార్కులే కొట్టేసింది. అలాగే గ్లామర్ పరంగానూ ఆకట్టుకుంది. మరి ఈ క్యూటీ ఎవరో గుర్తుపట్టారా? తను మరెవరో కాదు దిగంగనా సూర్యవంశీ. 2018లో కార్తికేయ హీరోగా నటించిన హిప్పీ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది దిగంగనా సూర్యవంశీ. ఆ తర్వాత 2021లో తెలుగు లో వచ్చిన "సీటీమార్" సినిమాతో అందరిని ఆకట్టుకుంది. ఇందులో హీరోయిన్ తమన్నాతో పోటీ పడి నటించిందీ అందాల తార. వీటితో పాటు వలయం, క్రేజీ ఫెలో, శివం భజే సినిమాల్లోనూ హీరోయిన్ గా నటించిందీ సొగసరి. అయితే తనకు సరైన బ్రేక్ రావడం లేదు. అందం, అభినయం పరంగా మంచి పేరొచ్చినా సినిమాలు సక్సెస్ కావడం లేదు.



# అందాలతో గత్తరలేపుతోన్న నభా నటేష్..

తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు నభా నటేష్. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టు అందుకున్న ఈ అమ్మడు.. ఆ తర్వాత అనుహ్యంగా సినిమాలకు దూరమైంది. కొన్నాళ్ల పాటు సైలెంట్ అయిన ఈ వయ్యారి తిరిగి రీఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే డార్లింగ్ సినిమాతో అలరించిన ఈ అమ్మడు.. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ సరసన స్వయంభు చిత్రంలో నటిస్తుంది. అలాగే ఈ బ్యూటీకి ఇప్పుడిప్పుడే తెలుగులో అవకాశాలు వస్తున్నట్లు సమాచారం. తాజాగా సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం గ్లామర్ ఫోజులతో కట్టిపడేసే నభా.. కిర్రాక్ ఫోజులతో మతిపోగొట్టేస్తుంది. ప్రస్తుతం నభా నటేష్ ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ఇట్స్ మై ఓన్ ఫాస్ట్ అండ్ ఫ్యూరియాస్ సాగా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. ఈ బ్యూటీకి నెట్టింట మంచి ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. అటు ట్రెడిషనల్.. ఇటు గ్లామర్ ఫోజులతో కట్టిపడేస్తుంది. తాజాగా బైక్ పై ఈ అమ్మడు షేర్ చేసిన క్యూట్ లుక్స్ ఫోటోస్ మెస్మరైజ్ చేస్తున్నాయి. అలాగే ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం సరైన హిట్టు కోసం ఎదురు చూస్తుంది. ఇప్పుడు ఆమె వెబ్ సిరీస్ లతోపాటు సినిమాల్లోనూ నటిస్తుంది.

# 'అమ్మా' తొలి అధ్యక్షురాలిగా 'రతి నిర్వేదం' ఫేమ్.. కొత్త సభ్యులు వీళ్లే..!





మలయాళీ సీనియర్ నటి, 'రతి నిర్వేదం' ఫేమ్ శ్వేతా మీనన్ అరుదైన ఘనత సాధించింది. ఓవైపు పోలీస్ కేసును ఎదుర్కొంటూనే .. 'మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ మూవీ ఆర్టిస్ట్స్' (AMMA) సంఘం ఎన్నికల బరిలో నిలిచిన ఆమె అధ్యక్షురాలిగా జయకేతనం ఎగురవేసింది. తద్వారా 'అమ్మా' చరిత్రలో ప్రెసిడెంట్ పదవి చేపట్టనున్న తొలి మహిళగా శ్వేత రికార్డు నెలకొల్పింది. ఉపాధ్యక్షురాలిగా లక్ష్మి ప్రియ, జాయింట్ సెక్రటరీగా కుక్కు పరమేశ్వరన్, జెనరల్ సెక్రటరీగా అన్సిబ హసన్ ఎంపికయ్యారు. జస్టిస్ హేమా కమిటీ రిపోర్టు.. తదనంతర పరిణామాల నేపథ్యంలో ఏడాది తర్వాత అమ్మా సంఘం ఎన్నికలు జరిగాయి. ఆగస్టు 15, శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు ఫలితాలను ప్రకటించారు. ప్రచారం నుంచి పోలింగ్ తేదీ వరకూ పరస్పర విమర్శలు, వివాదాలకు కేరాఫ్‌గా నిలిచాయి ఈ ఎన్నికలు. మలయాళం చిత్ర పరిశ్రమలో ఈ తరహాలో ఎలక్షన్స్ జరగడం ఇదే మొదటిసారి. సభ్యులుగా ఉన్న 506 మందిలో 298 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మమ్ముట్టి, ఫాహద్ ఫాజిల్, పృథ్వీరాజ్ సుకుమార్, నివిన్ పోలీ వంటి స్టార్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లలేదు. గత ఎన్నికల్లో 70 శాతం పోలింగ్ నమోదు కాగా ఈసారి 58 శాతమే రికార్డు అయింది. అయితే.. ఎన్నికలకు ముందే శ్వేతపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆమె ఉద్దేశపూర్వకంగానే అసభ్యకరమైన చిత్రాల్లో, ప్రకటనల్లో నటించిందని ఎర్నాకులంలోని సెంట్రల్ పోలీస్ స్టేషన్‌లో కేసు వేశారు కొందరు. దాంతో, శ్వేత కేరళ హైకోర్టును ఆశ్రయించగా..న్యాయమూర్తి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

విమర్శలు రావడంతో... మలయాళ చిత్ర పరిశ్రమలో నటీమణులపై, మహిళా ఆర్టిస్టులపై వేధింపులు, కాస్టింగ్ కౌచ్ విషయాల్ని బహిర్గంం చేసిన జస్టిస్ హేమా కమిటీ నివేదిక దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ కమిటీ రిపోర్టులో ప్రస్తావించిన అంశాలపై పెద్ద దుమారమే రేగింది. మోహన్ లాల్ నేతృత్వంలో కమిటీపై తీవ్ర విమర్శలు రావడంతో నిరుడు ఆగస్టు 27న సభ్యులందరూ రాజీనామా చేశారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com